తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారాయణ
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
11 జనవరి 2025
సంపుటి : 203
సంచిక : 208
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## నేటి నుంచి సంక్రాంతి సెలవులు

### మళ్లీ 18వ తేదీన తెరుచుకోనున్న బడి తలుపులు

హైదరాబాద్,
తెలంగాణలో సంక్రాంతి పండుగ హడావుడి మొదలైంది. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఎందుకంటే రేపట్నుంచి స్కూళ్లకు సంక్రాంతి సెలవులు కాబట్టి. స్కూల్ విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై పాఠశాలలకు వెళ్లారు. రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలలకు జనవరి 11 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు.

-మిగతా 2 లో



## సాగుయోగ్యమైన భూమికే
# రైతు భరోసా

### 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'



- అనర్హులకు పథకాలు అందకుండా చూడాలి
- ప్రభుత్వ పథకాలకు పూర్తి బాధ్యత మీదే
- ప్రజల్లోకి వాటిని సక్రమంగా తీసుకు వెళ్లాలి
- గ్రామసభలు నిర్వహించి పక్కగా అమలు చేయాలి
- అభివృద్ధి,సంక్షేమం మాకు రెండు కళ్లు
- కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

హైదరాబాద్,
ఈనెల 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. పథకాలను

-మిగతా 2 లో



## రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల

- తెలంగాణకు రూ.3,637
- ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు

న్యూఢిల్లీ,
దేశంలోని వివిధ రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త చెప్పింది. పన్నుల్లో వాటా కింద తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు నిధులను విడుదల చ ఏసింది. దేశంలోని 28 రాష్ట్రాలు/యూటీలకు కలిపి జనవరి నెలకు మొత్తం

-మిగతా 2 లో



## కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటే

- ఫార్మ్యాలా రేస్ కేసులో నిధులు ఎందుకు బదలాయించారు
- 700 కోట్లు ఎ క్కడ లాభాలు వచ్చాయో కెటిఆర్ చెప్పగలడా
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు

కరీంనగర్,
ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ అయితే ఆందోళనలు ఎందుకు చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడా అని ప్రశ్నించారు.

-మిగతా 2 లో





## ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ దూకుడు

- -హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి విచారణ
- -నిధుల విడుదలకు అనుమతులపై ప్రశ్నలు

హైదరాబాద్,
ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి ఏసీబీ విచారణ కొనసాగింది. శుక్రవారం దాదాపు 6 గంటలుగా బీఎల్ఎన్ రెడ్డిని ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ రికార్డులను పరిశీలించిన ఏసీబీ అధికారులు వాటిని బీఎన్ఎల్ రెడ్డి ముందు

-మిగతా 2 లో

## గత పాలనలో అన్ని రంగాల్లో పతనావస్థ



- రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారు
- బ్రాండ్ ఎపికి మళ్లీ మహర్దశ పట్టిస్తున్నాం
- నిర్మాణరంగానికి ప్రత్యేక ప్రోత్సాహం
- నరెడ్కో ప్రాపర్టీ షోలో సిఎం చంద్రబాబు నాయుడు

గుంటూరు,
గత పాలకులు అన్ని రంగాలనూ పతనావస్థకు తీసుకొచ్చారని.. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకొస్తామన్నారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన

-మిగతా 2 లో



## చలికి వణుకుతున్న ఉత్తరాది రాష్ట్రాలు

- ఉదయం వేళల్లో ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించలేని స్థితి
- వరుసగా చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు

న్యూఢిల్లీ,
చలి తీవ్రతకు ఉత్తరభారతం వణుకుతోంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు యూపీ, పంజాబ్, జార?ండ్, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు

-మిగతా 2 లో



## లొట్టపీసు కేసులో కేటీఆర్ అరెస్ట్ అయితే..?

- పార్టీని ముందుకు తీసుకెళ్లేదెవరో..
- పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చ ఇదే
- పెద్దాయన ఫామ్‌హౌజ్ వీడి వస్తారా అన్నది అనుమానమే

హైదరాబాద్,
బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్ కుటుంబ సభ్యులు, బంధువుల పార్టీ అన్నది జగమెరిగిన సత్యం. పార్టీ అంతా కెసిఆర్, కెటిఆర్, కవితల ఆధ్వర్యంలో నడుస్తుంది. పైకి హరీష్ రావు కనిపిస్తున్నా..ఆయనది నిమిత్తమైన పాత్ర. ఆయన గగ్గోలు బ్యాచ్‌లో ఉంటారు. అందుకే కేటీఆర్‌పై కేసు నమోదు కాగానే అడ్డదిడ్డమైన వాదనలు, అరుపులతో గగ్గోలు పెట్టాలని చూశారు. మొత్తంగా గతంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలుగా పనిచేసి వారంతా వచ్చి

-మిగతా 2 లో

# సాగుయోగ్యమైన భూమికే రైతు భరోసా

(మొదటి తరువాయి)

ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నాలుగు పథకాల అమలుపై రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో గ్రామసభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించాలని.. అందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కలెక్టర్లకు దిశానిర్ధేశర చేశారు. ఈ మేరకు కలెక్టర్లతో జరుగుతోన్న సమావేశంలో సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 'ఈ నెల 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తాను. అన్ని జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేస్తా. సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా చెల్లించాలి. పంట వేసినా.. వేయకపోయినా.. సాగుయోగ్యమైన భూమికి రైతు భరోసా ఇవ్వాలి. అనర్హులకు ఇవ్వొద్దు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పర్యటించి అనర్హులను గుర్తించాలన్నారు.. సాగు యోగ్యం కాని భూములను గుర్తించి మినహాయించాలి. స్థిరాస్తి భూములు, లేఅవుట్లు, నాలా కన్వర్షన్, మైనింగ్, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు సేకరించిన భూముల వివరాలను సేకరించాలి. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులను క్రోడీకరించుకోవాలి. గ్రామాల మ్యాప్‌లను పరిశీలించి క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకోవాలి. వాటిపై గ్రామ సభల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని సీఎం వివరించారు. ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోందని.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెల్లేది కలెక్టర్లేనని అన్నారు. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అని తెలిపారు. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం.. కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్ధవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది.. మీ పని తీరును మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరోవైపు.. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు.. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే.. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలన్నారు. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం.. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలని సీఎం కలెక్టర్లకు చెప్పారు. ఈ నెల 11 నుంచి15 లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు అర్హుల జాబితాను ఇంఛార్జి మినిస్టర్ కు అందించాలని సీఎం చెప్పారు. ఇంఛార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలన్నారు. జనవరి 26న అత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం.. ఇందుకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, గొప్పగా పనిచేస్తున్నదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలని తెలిపారు. మహిళా అధికారులు బాలికల హాస్టల్స్‌కు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపండని చెప్పారు. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోండి.. జనవరి 26 తరువాత తాను ఆకస్మిక తనిఖీలు చేస్తానని అన్నారు. నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి కలెక్టర్లను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు ప్రధాన పథకాలను ఈనెల 26వ తేదీ నుండి అమలుచేయాలని నిర్ణయించామన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటే

(మొదటి తరువాయి)

అందుకోసం ఏమైనా జైలుకు వెళతారా అని నిలదీస్తూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సర్కార్ సొమ్మును అక్రమంగా కట్టబెట్టి పైగా అడ్డగోలుగా మాట్లాడతవా అని కేటీఆర్ పై సీరియస్ అయ్యారు. కేబినెట్ ఆమోదం లేకుండా విదేశీ కంపెనీకి అంత అర్జెంట్‌గా 55 కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఫార్ములా ఈ రేస్ తో ప్రభుత్వానికి రూ.700 కోట్లు లాభం వచ్చిందని కేటీఆర్ అంటున్నారు.. మరీ ఆ లాభాలు ఎక్కడ వచ్చాయో చూపించాలని డిమాండ్ చేశారు. లొట్టపీసు సీఎం, లొట్ట పీసు ప్రభుత్వం అని కేటీఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నా.. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారు..? ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌ను అడ్డగోలుగా తిడుతున్నా పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేంటని అన్నారు. ఢిల్లీ వెళ్లి కేసీఆర్ కాంగ్రెస్ హై కమాండ్‌కు కప్పం కడుతున్నందుకే రేవంత్ ఏం చేయలేకపోతున్నారా.. అని నిలదీశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని.. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలపై, కేసీఆర్ కుటుంబ అవినీతిపై బీజేపీ రాజీలేని పోరు కొనసాగిస్తోందని ఈ సందర్భంగా బండి సంజయ్ స్పష్టం చేశారు.

# గత పాలనలో అన్ని రంగాల్లో పతనావస్థ

(మొదటి తరువాయి)

మాట్లాడారు. 'కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నా. గత ప్రభుత్వ హయాంలో ఈ రంగం అధ్వానంగా మారింది. ప్రజలు మమ్మల్ని నమ్మి 93శాతం స్ట్రయిక్ రేట్‌తో విజయం కట్టబెట్టారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణం ప్రారంభించాం. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ.2లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోంది. నిర్మాణ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం. ఈ రంగంపై 34లక్షల మంది ఆధారపడి ఉన్నారు. ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి. రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారానికి ముందుంటాం. వైకాపా పాలనలో అన్నింటికంటే ఎక్కువగా నిర్మాణ రంగం దెబ్బతింది. అధికారంలోకి రాగానే ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. ఎప్పుడూ చూడనివిధంగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి. వైకాపా ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి ముఖ్య కారణం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని కొంతమంది నష్టపోయారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నాం. మేం వచ్చాక రూ.4లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం. ఐదేళ్లలో 20లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే మా లక్ష్యం' అని చంద్రబాబు అన్నారు. ఉచిత ఇసుకతో నిర్మాణ రంగానికి ఊతమిచ్చామన్నారు. నిర్మాణ రంగం నిరంతరం జరిగే పక్రియ అని సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. రియల్ ఎస్టేట్ రంగంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. వైసీపీ పాలనలో నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. నిర్మాణ రంగానికి తాము ఊతమిచ్చామని ఆయన వివరించారు. శుక్రవారం గుంటూరులో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో అన్ని రంగాలు పతనావస్థకు చేరాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్టాన్ని సమస్యల వలయంగా మార్చేశారంటూ గత ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకురావాల్సి ఉందన్నారు. కొత్త ఏడాదిలో నిర్మాణ రంగం అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగం అధ్వానంగా ఉందని గుర్తు చేశారు. ప్రజలు తమను నమ్మి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో భారీ విజయం కట్టబెట్టారన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణాన్ని ప్రారంభించామని ఆయన స్పష్టం చేశారు. అందులోభాగంగా రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ.. తాజాగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చెప్పారు. బ్రాండ్ ఏపీ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోందన్నారు. బ్రాండ్ ఏపీ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోందన్నారు. భూ కబ్జాకారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా భూ సమస్యల దరఖాస్తులు తమకు వస్తున్నాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే భూ సమస్యలకు ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. వైసీపీ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని నష్టపోయారన్నారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంటు సాధన కోసం కృషి చేస్తున్నామని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత.. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్నారు. ఈ ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# లొట్టపీసు కేసులో కేటీఆర్ అరెస్ట్ అయితే..?

(మొదటి తరువాయి)

తమ సానూభూతి ప్రకటించి, దారాన్ని తాడులా పేనినట్లుగా ఒక్కటి కావాలనే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో భూకంపం వచ్చిందన్న భ్రమలు కలగించే పరిస్థితి ఉన్నట్లుగా చూపిస్తున్నారు. ఈ క్రమంలో కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. ఒకవేళ కెటిఆర్ అరెస్ట్ అయితే పార్టీని ఎవరు నడిపిస్తారన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే నేరుగా హరీష్ రావు చేతిలో పగ్గాలు పెట్టడం ఆ ఇంటి పెద్దలకు ఇష్ట లేదు. కెటిఆర్ పరోక్షంలో బీఆర్ఎస్ పార్టీని ఎవరు నడిపించాలనే దానిపై కేసీఆర్ కూడా చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. ఫార్మూలా ఈ రేస్ కేసులో ప్రభుత్వం వద్ద ఇప్పటికే అనేక బలమైన సాక్ష్యాధారాలు ఉన్నాయి. ఈ కేసు ఊరికే ముగిసేది కాదు. దర్యాప్తు జరుగుతూ పోతుంటే, మరిన్ని కొత్త విషయాలు బయటకు వచ్చేట్లున్నాయి. ఇలాంటి స్థితి కనిపిస్తున్న సందర్భంలో కేటీఆర్ చాలా అసహనానికి గురవుతున్నారని ఆయన ఎదురుదాడి విమర్శను బట్టి అర్థం చేసుకోవచ్చు. పైసా అవినీతి జరగలేదు..ప్రభుత్వ పరంగా జరగాల్సిన విచారణలో అవినీతి ఎక్కడుందని, ఇంకా గట్టిగా వాదిస్తూ.. లొట్టపీసు కేసు అని పదేపదే చెబుతున్నారు. ఇది ఆయనలోని అసహనాన్ని బయటపెడుతున్నాది. ఆయన లాయర్లు ఇది లొట్టపీసు కేసు కదని చెప్పే ఉంటారు. పదేపదే ఇదే పదం వాడుతూ, సిఎం ర ఏవంత్ రెడ్డిని కూడా అనరాని మాటలతో విమర్శలు చేస్తూ.. తనలోని ఇకపోతే÷–స్టేషన్‌ను బయటపెట్టుకుంటున్నారు. వందిమాగధులు చేరి, ఎంతగా ఎదురుదాడికి పూనుకున్నా ఈ లొట్టపీసు గట్టి కేసు అని మున్ముందు రుజువు కాబోతున్నదనడంలో సందేహం అక్కర్లేదు. కపోతే ఈ లొట్టపీసు కేసులో 'విదేశీ కంపెనీకి పురపాలకశాఖ నేరుగా నిధులు చెల్లిస్తే చట్టపరమైన సమస్యలు వస్తాయిన కేటీఆర్‌కు తెలియంది కాదు. కెటిఆర్ కూడా మళ్లీ తామే అధికారంలోకి వచ్చేది కనుక ఏమీ కాదన్న ధోరణిలో అతి విశ్వాసంతో ,,,అంతా తాను చూసుకుంటానని ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్‌కు భరోసా ఇచ్చి వుంటారు.

# రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల

(మొదటి తరువాయి)



రూ.1,73,030 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో తెలంగాణకు రూ.3,637 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు ఇచ్చింది. మూలధన వ్యయం, అభివృద్ధి, సంక్షేమానికి నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొంది. కాగా.. గత నెల(డిసెంబర్)లో రూ. 89,086 కోట్లను పన్నుల్లో వాటా కింద రాష్ట్రాలకు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.

# నేటి నుంచి సంక్రాంతి సెలవులు



(మొదటి తరువాయి)

18వ తేదీన పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఇక జూనియర్ కాలేజీలకు జనవరి 11 నుంచి 16 వరకు సెలవులు ప్రకటించారు. 17న పునఃప్రారంభం కానున్నాయి. సెలవు దినాల్లో ఎట్టి పరిస్థితుల్లో కూడా తరగతులు నిర్వహించకూడదని ఇంటర్మీడియట్ బోర్డు ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలను హెచ్చరించింది. ఇంటర్ బోర్డు నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# చలికి వణుకుతున్న ఉత్తరాది రాష్ట్రాలు

(మొదటి తరువాయి)

పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. ఆయా ప్రాంతాలను దట్టమైన పొగ కమ్మేసింది. ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో పొగమంచు కారణంగా ఢిల్లీ లఖ్‌నవూ జాతీయ రహదారిపై అరడజనుకుపైగా వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. శుక్రవారం ఉదయం ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఫలితంగా దృశ్యమానత దారుణంగా పడిపోయింది. కొన్ని ఏరియాల్లో విజిబిలిటీ జీరోగా నమోదైంది. ఈ కారణంగా ముందు వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఫలితంగా ఇవాళ ఉదయం ఢిల్లీ లఖ్‌నవూ జాతీయ రహదారిపై ఆరుకుపైగా కార్లు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఆ కార్లు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడినట్లు సమాచారం. ఆ రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రంగంలోకి దిగిన అధికారులు ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ దూకుడు

(మొదటి తరువాయి)




ఉంచి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. హెచ్ఎండీఏ బోర్డు ఖాతా నుంచి ఎఫ్ఈవోకు రూ.55 కోట్లు రిలీజ్ చేయడంలో బీఎల్ఎన్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు ఏసీబీ భావిస్తోంది. ఈ మేరకు నేడు విచారణ చేపట్టింది. అయితే ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఆదేశాలతోనే నగదు రిలీజ్ చేసినట్లు విచారణలో బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాను ప్రొసీడింగ్స్ అన్ని పూర్తి చేశానని రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. ఇందులో తన సొంత ప్రయోజనాలు ఏమీ లేవని ఏసీబీ అధికారులకు బీఎల్ఎన్ రెడ్డి వివరించినట్లు సమాచారం. ఒకవైపు మంత్రి కేటీఆర్.. మరోవైపు పైఅధికారి ఒత్తిడి వల్లే రూ.55 కోట్లకు సంబంధించి తాను ప్రొసీడింగ్స్ చేసినట్లు బీఎల్ఎల్ రెడ్డి విచారణలో చెప్పారు. నగదు బదిలీ చేస్తే భవిష్యత్తులో ఇరుక్కుపోతామని తనకు ముందే తెలుసని ఏసీబీ అధికారులకు బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. అయినా అప్పటి పరిస్థితుల వల్లే నిబంధనలకు విరుద్ధంగా ముందుకు వెళ్లాల్సి వచ్చినట్లు చెప్పినట్లు సమాచారం. తాను ఏసీబీ విచారణకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని, ఈడీ అడిగిన ప్రశ్నలనే మీరూ అడుగుతున్నారని ఏసీబీ అధికారులకు ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. ఈడీ అడిగిన ప్రశ్నలన్నిటికీ తాను సమాధానం ఇచ్చానని, ఏసీబీ విచారణలో బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది.

# ఏజెన్సీ విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్ష మెటీరియల్ పంపిణీ చేసిన గూడూరు సిఐ బాబురావు





**మహబూబాబాద్ బ్యూరో జనవరి 10 (తరంగాలు)**
జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గూడూరు సిఐ బాబురావు కొత్తగూడ మండలం ఓటాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మరియు గంగారాం మండలం తిరుమలగండి గ్రామ పాఠశాలలను సందర్శించి ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నూతన విద్యా విధానాలను సాంకేతికతను అందిపుచ్చుకోలేక, పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా పోటీ పడలేకపోతున్నారు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తూ, సకల సౌకర్యాలు కల్పిస్తూ, పూర్తి ఉచితంగా హాస్టల్ సౌకర్యంతో విద్యనందించే తెలంగాణ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించినట్లయితే ఏజెన్సీ విద్యార్థులకు ఎంతగానో మేలు జరుగుతుందని, మంచి



విద్యతో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో మంచిగా స్థిరపడేందుకు దోహదం చేస్తుందన్న ఉద్దేశంతో గురుకుల విద్యాలయాల ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష మరియు జవహర్ నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్ తో పాటు మోడల్ టెస్ట్ పేపర్ల బుక్స్ ను విద్యార్థులకు ఉచితంగా అందించడం జరిగింది. విద్యార్థులకు పాఠాలు బోధించి, ఆత్మీయ పలకరింపుతో పిల్లల్ని ఉత్సాహపరిచినాడు విద్యార్థులకు కొన్ని జనరల్ నాలెడ్జ్ సంబంధించిన ప్రశ్నలు అడిగి, పిల్లలతో మమేకమై ఉత్సాహపరచడం జరిగింది. ఇచ్చిన మెటీరియల్ బాగా చదువుకొని ప్రవేశ పరీక్ష లో మంచి మార్కులు సాధించి గురుకుల విద్యాలయలలో సీటు సంపాదించాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. మీరంతా నిరుపేద కుటుంబ నేపథ్యం కలవారని, మంచిగా చదువుకోవడం వల్ల మాత్రమే మీ యొక్క జీవితాలు ఉన్నతంగా ఉంటాయని, మంచిగా చదివే విద్యార్థులకు మా ప్రోత్సాహం తప్పకుండా అందిస్తామన్నారు కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున పాఠశాలకు, విద్యార్థులకు ఎలాంటి సహాయం కావలసిన అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు కార్యక్రమంలో కొత్తగూడ ఎస్సై కుశ కుమార్, గంగారం ఎస్సై రవికుమార్, ప్రొబెషనరీ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి సౌజన్యంతో ముగ్గుల పోటీలు





**-నేలకొండపల్లిలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన పొంగులేటి మాధురి**
**-కూసుమంచిలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన పొంగులేటి శ్రీలక్ష్మి రెడ్డి**
**-ఒక్కో మండలం నుంచి 500మందికి పైగా మహిళలు హాజరు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
నేలకొండపల్లి/కూసుమంచి:తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సౌజన్యంతో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ముగ్గుల పోటీలు జరుగుతున్నాయి.అందులో భాగంగా శుక్రవారం నేలకొండపల్లి,కూసుమంచి మండలాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఒక్కో మండలం నుంచి 500 మందికి పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు.పండుగకి రెండు రోజుల ముందే ఆయా మండలాల్లో పండుగ కోలాహలం కనిపించింది.పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి సతీమణి పొంగులేటి మాధురి,కూసుమంచి మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సతీమణి పొంగులేటి శ్రీలక్ష్మి రెడ్డి హాజరై బహుమతులు అందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకీ పార్టిసిపేషన్ బహుమతిని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో పాటు రెండు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతు బతుకు ఆగం...

**బోనస్ ఎగవేతకు రేవంత్ కుట్ర...**
**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

రాష్ట్రంలో రేవంత్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాష్ట్ర రైతులను ఆగం చేసిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం నర్సంపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఎగవేసే కుట్ర పన్నుతోందని నెలరోజులుగా రైతులకు బోనస్ అందడం లేదని రైతు భరోసా ఎగవేతకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేసిందన్నారు. నెల రోజులుగా రైతులు బోనస్ కోసం పడిగాపులు కాస్తున్న రేవంత్ రెడ్డికి పట్టింపు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజకీయ కక్ష సాధింపు చర్యలు పేదల ఇండ్ల కూల్చివేతలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం బోనస్ డబ్బులను సకాలంలో రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతులకు



అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ చెల్లిస్తామని చెప్పి చివరకు కేవలం సన్న వరి రకానికి మాత్రమే బోనస్ చెల్లిస్తామని పంట కొనుగోలు చేసి నెల రోజులు దాటిన రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు పడలేదన్నారు. యాసంగి పంటకాలం ప్రారంభమై రైతు వ్యవసాయ పనులు చేసుకుంటుంటే వారికి పెట్టుబడి సాయం కింద అందవలసిన రైతు భరోసా అనేక షరతులు విధించి రేపు మాకు అంటూ కాలయాపన చేస్తున్న రేవంత్ రెడ్డికి రైతుల ఉసురు తగులుతుందని అన్నారు. రైతులు వర్షాకాలం పండించిన పంటలను కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం బోనస్ చెల్లిస్తా అని చెప్పి రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేసి బోనస్ చెల్లించకుండా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత, కరెంటు కోత, రైతు భరోసా మరియు బోనస్ అందక రైతులను గోసపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిందని అన్నారు. రైతులపై కక్ష సాధింపు చర్యలు కాకుండా ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చి రాష్ట్ర రైతన్నను ఆదుకోవాలని లేనిచో రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గట్టి గుణపాఠం తప్పదని పెద్ది సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు పెంచాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్**



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 10 (తరంగాలు)**
శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ కలిసి వైద్యాదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో సాధారణ ప్రసవాలు పెంచాలని, సిజేరియన్ రేట్ తగ్గించాలని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ప్రసవాలు పెంచాలని, అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు చేయాలని , ముఖ్యంగా సిఎస్సి గూడూరు,గార్ల,లలో సాధారణ ప్రసవాలు చేయాలని , డివిజన్ల వారీగా హెల్త్ స్టాఫ్ కి అవేర్నెస్ కల్పిస్తామని పేర్కొనడం జరిగింది కార్యక్రమములో డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకట్ రాములు, ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్, మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ కె వి రాజు,సబ్ యూనిట్ ఆఫీసర్స్ రామకృష్ణ, వడ్డెబోయిన శ్రీనివాస్, డిడియం సమిత్ తదితరులు పాల్గొన్నారు

# బీసీ పోలీస్ అధికారులకు ప్రాధాన్యత గల పోస్టుల్లో అవకాశం కల్పించాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాసిన బీసీ నేత లింగం గౌడ్**



**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 10(తరంగాలు):**
బీసీ పోలీస్ అధికారులకు ఎస్సై స్థాయి నుండి ఐపీఎస్ స్థాయి వరకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారికి ప్రాదాన్యత గల పోస్టుల్లో అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ అన్ని అర్హతలు,సిన్సియారిటీ సీనియారిటీ ఉన్న పదోన్నతులు పోస్టింగ్ విషయాలలో బీసీ పోలిస్ అధికారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేవలం లాబీయింగ్ చేసే వారికి రాజకీయ పలుకుబడి ఉన్న కొంతమంది రెండు కులాలకు మాత్రమే ప్రాధాన్యతను ఇస్తున్నారు. మెజార్టీగా ఉన్న బీసీలకు ఈ విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని,ఎంతో ప్రతిభ ఉన్న బీసీ పోలీస్ అధికారులకు లూప్ లైన్లో లేదా విఆర్ లో ఉంచుతున్నారని దయచేసి వారికి ప్రాదనతగల పోస్టులో అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్ గౌడ్ మరియు గోదా రవి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు 8,00,000 లక్షల భద్రత ఎక్స్గ్రేషియా చెక్కు

**చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం పోలీస్ కంట్రోల్ రూమ్ (పి సి ఆర్) భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ హెచ్.కోక్యా కుటుంబ సభ్యులకు రూ.8,00,000/-భద్రత ఎక్స్గ్రేషియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు.పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దాతల సహకారం..






**-సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అభినందన**


**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 10 (తరంగాలు):** మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో దాతల సహకారంతో విద్యార్థులకు టైలు, బ్యాడ్జీలు, బెల్టులు పంపిణీ చేసి, పాఠశాలలో ఏర్పాటు చేసిన మినీ గ్రీన్ గార్డెన్‌ను సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మనాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతోంది. అయితే, దాతలు ముందుకొచ్చి విద్యార్థుల అభ్యున్నతికి సహాయ సహకారం అందించడాన్ని అభినందించాలి అని అన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో అన్ని రంగాల్లో ఎదుగుతున్నారని అన్నారు.

**సహాయదారులు వివరాలు:**

1. జి. బేబి రాణి – రెండు మోటార్ల కోసం రూ.,40,000
2. కుర్ర కాంతి–కృష్ణ కాంత్ నాయక్ – గేట్ ఏర్పాటుకు రూ.,16,000
3. సూర్య రామారావు డయోగ్నస్టిక్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కుర్ర కాంతి–కృష్ణ కాంత్ నాయక్ సంయుక్తంగా టైలు, బ్యాడ్జీలు, బెల్టుల కోసం రూ.,45,000
4. కే. పరశురాములు, ఎం. శారద బాయి, బి. జనార్ధన్ రెడ్డి సంయుక్తంగా మైక్ బహూకరణకు రూ.,15,000
5. గుడపురి లక్ష్మణ్, కన్నెబోయిన వెంకటేశ్వర్లు వాకర్స్ అసోసియేషన్ ద్వారా 50 మొక్కలు
6. జి. గాంధీ (వినాయక హాస్పిటల్) – గార్డెన్ ఫినిషింగ్ కోసం రూ.,5,000
7. నూతన ఉపాధ్యాయులు జానయ్య, లక్ష్మయ్య, స్వామి, మీనా, జంగయ్య, భవాని – మినరల్ ప్లాంట్ రిపేర్ కోసం రూ.,30,000

సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ దాతలను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో హరి బాబు, ఎంఈఓ బాలు నాయక్, 17వ వార్డు కౌన్సిలర్ రవి నాయక్, కౌన్సిలర్ నర్సిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ భవాని, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్, ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్ బేగం, ధన లక్ష్మీ, వెంకటరమణారెడ్డి, బేబి రాణి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు దాతల సహకారంతో అందిన ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యాభ్యాసంలో ముందుకు సాగాలని సబ్ కలెక్టర్ సూచించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ




**మహబూబాబాద్ బ్యూరో జనవరి 10 (తరంగాలు)** తెలంగాణ బహుజన విప్లవ వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కురవి గేటు వద్ద శనివారం రోజున ఉదయం 9.00 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం కలదు మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ఉన్న గౌడ కుల ప్రముఖులు, గౌడ కుల బంధువులు తప్పనిసరిగా సకాలంలో హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు జెర్రిపోతుల వెంకన్నగౌడ్ ప్రధాన కార్యదర్శి సమ్మెట వెంకన్నగౌడ్, కోశాధికారి బిక్కి వెంకటేశ్వర్లుగౌడ్ గౌరవ అధ్యక్షులు ముత్యం వెంకన్నగౌడ్ ఆహ్వానించువారు

## రాష్ట్ర స్థాయి విజేతలకు అదనపు కలెక్టర్ అభినందనలు



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 10 (తరంగాలు)** జనవరి 7 నుండి 9 వరకు మహబూబ్ నగర్ జిల్లాలోని జడ్చర్ల, పోలేపల్లి సెజ్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపిక అయిన ఏకశిలా హై స్కూల్, మహబూబాబాద్ విద్యార్థి శ్రీకరన్ రెడ్డి జూనియర్స్ విభాగంలో. ఉపాధ్యాయ విభాగం లో డాక్టర్ వి గురునాధరావు లను శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అభినందించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ స్థాయిలో రాణించాలని, పేటెంట్స్ కూడా సహకరించాలిని ఆశభావం వ్యక్తం చేశారు సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయి లో కూడా మన జిల్లా కీర్తి పతకాన్ని ఎగురవేయాలని అన్నారు సైన్స్ అధికారి అప్పారావు మాట్లాడుతూ జనవరి 21 నుండి 25 వరకు పుదుచ్చేరి లో జాతీయ స్థాయి సైన్స్ ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన



**పాలేరు ఆర్సీ.10 జనవరి (తరంగాలు).** పాలేరు నియోజకవర్గంలో ని తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సైబర్‌నేరాల గురించి అవగాహన కల్పిస్తున్న ఎస్సై 2 రామలింగారెడ్డి ..ఇటీవల సైబర్ నేరస్తులు డిజిటల్ అరెస్టు పేరుతో వీడియో కాల్ చేస్తూ, బెదిరిస్తూ అకౌంట్లో ఉన్న డబ్బులు తీసుకోవడం జరుగుతున్నది. అలాంటి వీడియోలను నమ్మవద్దని, అలాంటి కాల్ వచ్చినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ ఫ్రీ కాల్ 1930 కు కాల్ చేసి తెలుపగలరని అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు...

## ద్విచక్ర వాహనాన్ని డీ కొట్టిన అశోక్ లేలాండ్ వాహనం






**ఆలేరు ఆర్సీ, జనవరి 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిపల్లి గ్రామం వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన అశోక్ లేలాండ్ వాహనం ప్రమాద స్థలిలో వ్యక్తి మృతి. రాయిపల్లి గ్రామానికి చెందిన దేవరబోయిన శ్రీను గా గుర్తింపు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణ రాష్ట్ర బి ఎస్ ఐ క్యాలెండర్ ఆవిష్కరించిన జాతీయ అధ్యక్షులు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 10,(తరంగాలు)** భారతీయ బౌద్ధ మహా సభ జాతీయ అధ్యక్షులు ఉపాసకులు చంద్రబోధి పాటిల్ న్యూ డిల్లీ నుండి మద్రాసు వెళ్ళుతూ బి ఎస్ ఐ రాష్ట్ర శాఖ ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్ ను వరంగల్ ఆవిష్కరిస్తూ నైతిక విలువలు కోల్పోయిన వ్యక్తులు చేస్తున్న అమానవీయ చర్యలు చూసి సభ్య సమాజం సిగ్గుతో తలలు దించుకునే స్థితి దాపురించిందని,మానవుని కేంద్రం చేసుకుని శీలమే పునాదిగా గౌతమ బుద్ధుడు బోధించిన ధర్మాన్ని యువత బుద్ధి జీవులు అధ్యయనం చేసి సత్సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు.పాటిల్ ప్రయాణిస్తున్న ట్రేన్ వరంగల్ స్టేషన్ లో ఆగినప్పుడు,రాష్ట్ర ఉపాధ్యక్షులు యన్.సుదర్శనం,ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.అంబేడ్కర్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణ స్వామి,వరంగల్ జిల్లా కార్యదర్శి ఎ.కుమారస్వామి,బి.సారయ్య,జి.కొమురయ్య,పి.నర్సయ్య, మనోహర్ ఆనంద్ పూల గుంచం,ఇచ్చి పంచశీల జెండా వేసి వీడ్కోలు పలికారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డైరీ ఆవిష్కరణ

**ఎంపీ రఘువీర్ రెడ్డికి తిరుపతి స్వామి వారి ప్రసాదం అందజేత**



**మిర్యాలగూడ ఆర్సీ జనవరి 10(తరంగాలు):** మిర్యాలగూడ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి పాల్గొని డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పట్టణ అధ్యక్షులు నూకలు వేణుగోపాల్ రెడ్డి మరియు రెడ్డి కాలనీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.అనంతరం కౌన్సిలర్ శేఖర్ రెడ్డి, 25వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి, తిరుమల తిరుపతి దేవస్థానం నుండి ప్రత్యేకంగా తెప్పించిన స్వామి వారి మహా లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చెల్లా వెంకన్న యాదవ్, జలంధర్ రెడ్డి, 27వ వార్డు ఇంచార్జ్ లక్ష్మణ్, 19వ వార్డు ఇంచార్జ్ బెజ్జం నాగరాజు, రాథోడ్ శ్రీనివాస్, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు రైతులకు కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్

**రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలి బిజెపి**




**ఆలేరు ఆర్సీ, జనవరి 10(తరంగాలు) :** భారతీయ జనతా పార్టీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అనంతుల పాండు రంగారెడ్డి, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తండా కృష్ణ గౌడ్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించి రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కారణంగా రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మోటకొండూర్ మండల తహసిల్దార్ కి మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పీసరి తిరుమల్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు మల్ల అశోక్, మండల ప్రధాన కార్యదర్శి అలేటి నాగరాజు,మండల కోశాధికారి బాల్ద నరసింహులు, మండల యువ మోర్చా అధ్యక్షులు భూమండ్ల సతీష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్, గడ్డం రమేశ్, భూత్ అధ్యక్షులు పూర్మ తిరుమల్, రేగు ఇస్తారి, భూమండ్ల మురళి,కోంతం యాదిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సవాల్




**ఆలేరు ఆర్సీ, జనవరి 10(తరంగాలు):** ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శుక్రవారం రోజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ నా పై ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా! నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా? గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మతి స్థిమితం కోల్పోయి ఆరోపణలు చేస్తున్నారు. బీర్ల అయిలయ్య బదులు నీళ్ల అయిలయ్య అని ఆలేరు ప్రజలు పేరు మార్చారు.కొలనుపాక ల్యాండ్ ఇష్యూతో నాకు ఎలాంటి సంబంధం లేదు. బీర్ల అయిలయ్య బినామీలు ఎవరో నిరూపించు. 154 డాక్యుమెంట్లలో తన అనుచరుల పేర్ల మీద ఒక్క డాకుమెంట్ ఉన్నా రాజీనామా చేస్తా. నా సవాల్ స్వీకరించి మీరు చేసిన ఆరోపణలు నిరూపించు తక్షణమే రాజీనామా చేస్తా. నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటవా? కేటీఆర్ తప్పు చేసిండు కాబట్టే ప్రశ్నించా బీసీ ఎమ్మెల్యేను కాబట్టే ఆరోపణలు చేస్తున్నారు. ప్రజాధరణ చూసి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఓర్వడం లేదు. దమ్ముంటే పది రోజుల్లో నిరూపించాలి. వెంటనే సవాల్ స్వీకరించి బహిరంగ చర్చకు రావాలి. నా ఆలేరులో అభివృద్ధే తప్ప అవినీతికి పాల్పడను.నీకు మతి స్థిమితి సరిగా లేదు. వెళ్లి ఎర్రగడ్డలో చూపించుకో నేనే రెఫర్ చేస్తా అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మీడియా సమావేశంలో తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ముక్కోటి ఏకాదశి వేడుకలు ఉత్తర ద్వార దర్శనాలు

**-గోదారంగనాద స్వామి ఆశీస్సులు పొందిన భక్తులు**



**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 10 (తరంగాలు):** ఈదులగూడ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు తెల్లవారుజామున భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిపారు. భక్తజనాలు పెద్ద సంఖ్యలో హాజరై గోదారంగనాద స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ముక్కోటి ఏకాదశి పవిత్ర దినమని, విష్ణువుకు అతి ప్రీతిపాత్రమైన ఏకాదశి గా భక్తులు విశ్వసిస్తారు.వైష్ణవ సంప్రదాయంలో విశిష్టమైన ఈ పండుగను వేడుకగా జరపడం ఆనవాయితీ. శుక్రవారం ఉపవాస దీక్ష చేపట్టి భక్తులు దేవాలయాలను సందర్శించడం విశేషం.ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ బండి యాదగిరి రెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ చల్లా నాగమ్మ వెంకన్న లు పాల్గొన్నారు. వారు స్వయంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆహారం పంపిణీ చేశారు.ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భాన్ని పురస్కరించుకుని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న ప్రతి భక్తుడికి సకల శుభాలు కలగాలని కోరుకున్నారు.

# పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీ నిర్వహించిన ప్రిన్సిపాల్.



**పాలేరు ఆర్సీ 10జనవరి(తరంగాలు ):** తిరుమలాయపాలేం శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలు నందు రానున్న సంక్రాంతి పండుగ పురస్కరించుకొని రంగోలి (ముగ్గుల పోటీ) నిర్వహించబడినది.కళాశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రంగులతో ముగ్గులువేశారు. మన సంస్కృతిని మేలవించు విధంగా ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో, ఎన్ ఎస్ ఎస్. పి ఒ నారాయణరావు,నరసింహారావు నిర్వహింపజేశారు. విద్యార్థులను ఉత్సాహపరిచి కార్యక్రమం నిర్వహించుటలో కళాశాల మహిళా అధ్యాపకులు లలిత, విజయలక్ష్మి,జయశ్రీ, శ్రీలత, గ్రంథ పాలకులు పద్మావతి, అసిస్టెంట్ చిలకమ్మ తదితరులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం విద్యాక్షేత్రలో సంక్రాంతి సంబురాలు






**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఖమ్మం నగరంలో గొల్లగూడెం రోడ్డు మధురానగర్? ప్రాంతంలో వెలసిన విద్యాక్షేత్ర ఉన్నత పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఆవరణలో తెలుగుతనం, తెలుగు స్రాప్రదాయం, సంస్కృతి ప్రతిబింబించే అనేక కళాకృతులను పాఠశాల నిర్వాహకులు ఆవిష్కరింపజేశారు. విద్యాక్షేత్ర పాఠశాల కరస్పాండెంట్? సౌభాగ్య, ప్రిన్సీపాల్? భారతి,డైరెక్టర్? నాగభూషణం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు నిర్వహించిన తీరు విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతో ఆకట్టుకుంది.విద్యార్థుల తల్లిదండ్రుల చేత ముగ్గులు, గాలిపటాలు ఎగురవేయడం,విద్యార్థిని,విద్యార్థుల చేత పలు సంస్కృతిక కార్యక్రమాలు చెపట్టటంతోపాటు హరిదాసులు, కొడిపందెలు, గంగిరెద్దులు,బొమ్మల కొలువు, పొంగళ్లు, భోగి మంటలు,ఎద్దుల బండి,పల్లెదనం ఉట్టిపడేలా గ్రామీణ గుడెసెలు, గోరింటాకు, భోగిపండ్లు తదితర కార్యక్రమాలతో పాఠశాలలోనే ముందస్తు సంక్రాంతి సంబురాలు నిర్వహించడంపై పలువురు అభినందనలు ప్రకటించారు. ఈ కార్యక్రమం నిర్వహించడంపై ఖమ్మం స్టడీసర్కిల్? కళాశాల అధినేత నరసింహారావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బస్సు డ్రైవర్ ను దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు నమోదు



**ాూమిర్యాలగూడ ఆర్సీ, జనవరి 10(తరంగాలు)** బీగత నెల 18 వ తారీఖు నాడు మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ లో హైదరాబాదు-మిర్యాలగూడ డిపో బస్సు ను ప్లాట్ ఫాం-03 మీద కు బస్సు డ్రైవర్ గండికోట శ్రీనివాస్ ప్రయాణీకులను తీసుకెళ్ళుట కు తీసుకువస్తుండగా ప్లాట్ ఫాం మీద నూనావత్ అఖిల్ తన బైక్ ని అడ్డంగా పెట్టగా,సదరు బస్ డ్రైవర్ ప్రక్కకు తీయమన్నందుకు డ్రైవర్ ను దుర్భాషలడుతూ తన యొక్క విధులకు ఆటంకం కలిగించి దాడి చేసి తీవ్రంగా గాయ పరచిన నునావత్ అఖిల్ ను శుక్రవారం మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ వారు అరెస్టు చేసి కోర్టులో హజరు పరచగా, గౌరవ మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించారు అని టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగర్జున తెలిపినారు. ఇందులో యస్.ఐ రాంబాబు, పి.సి లు లక్ష్మణ్, సమద్ లు రైటర్ లు అక్బర్, రామకృష్ణ,నరేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**-కాసుల నరేష్ బోనగిరి గణేష్ ఎస్.ఎఫ్.ఐ ఆలేరు మండల కార్యదర్శి**

**-డి.వై.ఎఫ్.వై ఆలేరు పట్టణ కార్యదర్శి**






**ఆలేరు ఆర్సీ, జనవరి 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రైమరీ స్కూల్ గర్ల్స్ హైస్కూల్,బాయ్స్ హైస్కూల్ ఎస్.ఎఫ్.ఐ,డి.వై.ఎఫ్.ఐ మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ముగ్గుల పోటీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.వై మండల కార్యదర్శి కాసుల నరేష్,బోనగిరి గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళల సృజనాత్మక నైపుణ్యానికి ప్రతిబింబాలు ముగ్గులు అని అన్నారు. వారి ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగ పడుతాయని,విద్యార్థినిలు ఎవ్వరికీ బయపడకుండ ప్రస్తుతమున్న సమాజంలో అన్ని రంగాల్లో ముందుండి తమ వ్యక్తిగత జీవితంలోనే కాకుండా దేశ ఉజ్వల భవిష్యత్తుకు అండగా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ లక్ష్మి ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు భారతమ్మ, బాయ్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మంజుల, రిటైర్డ్ టీచర్ మంద సోమరాజు, పూల నాగయ్య, ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.ఐ నాయకులు కంతి విక్రమ్,కాముని ప్రణయ్,కంతి రాజు, మోరిగాడి పృథ్వి,గాడిపల్లి ప్రశాంత్,రేగోటి ప్రశాంత్ పాటశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ నగేష్ ఆర్థిక చేయూత



**ఆలేరు ఆర్సీ, జనవరి 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన రాగీరు అంజయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి వారి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళు లు అర్పించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్ఫూర్తితో వారి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహచారి,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య,పిఎసీఎస్ డైరక్టర్ నోముల వెంకట్ రెడ్డి నాయకులు మురారిశెట్టి మల్లేశం, జన్నాయికోడె యుగంధర్,ఎద్దు వెంకన్న,బొబ్బలి అంజిరెడ్డి,రంగ శేఖర్,రంగ స్వామి,రంగ శ్రీను,కట్టేకోల అబ్బసాయులు, లోడి శ్రీశైలం, రాగటి స్వామి,పాశం మల్లారెడ్డి,కోరే యాదయ్య, ఎలగందుల శ్రీను,కోరే మల్లేష్,రాగటీ సత్యనారాయణ, ఎలగందుల మహేష్,కోరే అశోక్, బండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాధపురం యాక్సిడెంట్ బాధితులను పరామర్శించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో** పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో శుక్రవారం కారు,ఆటో ఢీకొనగా ఐదుగురు వ్యక్తులకు గాయాలయ్యాయి.క్షతగాత్రులను పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు.ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్,డాక్టర్ సోమరాజుదొర తో మాట్లాడారు.మెరుగైన వైద్యం అందించాలని కొత్వాల కోరారు.క్షతగాత్రుల బంధువులకు దైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,గంధం నరసింహారావు,దారా చిరంజీవి,మాలోత్ కోటి నాయక్,కొండం పుల్లయ్య, కుమార్,జగన్నాధపురం గ్రామస్తులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పార్వతమ్మ



**నర్సంపేట జనవరి 10 తరంగాలు:**
వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా కర్నాటి పార్వతమ్మ ఎన్నికైనట్లు శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పార్వతమ్మ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు చేతుల మీదుగా రెండవసారి వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియామక పత్రం అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పార్వతమ్మ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షురాలిగా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి, ప్రజా ప్రతినిధులకు, సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం ఎల్లప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**ఆలేరు ఆర్సీ, జనవరి 10(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. యాదగిరిగుట్ట మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.అనంతరం రాళ్ల జనగాం గ్రామంలో సిసి రోడ్డు పనుల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు,కార్యకర్తలు, ఆయాగ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరం



**జఫర్గడ్ ప్రతినిధి జనవరి 10(తరంగాలు):**
మండలంలోని సూరారం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ,పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, మరియు గాలికుంటు వ్యాది నివారణ టీకాల కార్యక్రమము నిర్వహించడం జరిగింది ఈ పశు వైద్య శిబిరంను మండల పశు వైద్యాధికారి డా..సి.ఎచ్.రజిత మరియు డా..కాకుమాను శ్రీనాథ్ ఉప్పుగల్ పశువైద్యాధికారి హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ శిబిరంలో 76పశువులు రాగా 22ఎదుకు రాని 33 దూడలకు నట్టల నివారణ మందులు 3గెదేలకు కృత్రిమ గర్భధారణ 10గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. శిబిరంలో వి.ఏ.కే మంజుల , గోపాలమిత్ర సూపర్వైజర్ వై .రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు గుజ్జరి రాజు,చిలువేరు నగేష్,కత్తుల లచ్చయ్య , గోపాల్,సంపత్,రమణాచారి, అయాస్,ట్రైనింగ్ గోపాలమిత్ర దివ్య,గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# మతిభ్రమించి మాట్లాడుతున్న ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



**ఆలేరు ఆర్సీ, జనవరి 10(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజున మండల కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ గత 10 సంవత్సరాల మీ పాలనలో అభివృద్ధికి దూరమైన ఆలేరు నియోజకవర్గంని ఒక ఏడాది కాలంలోనే అభివృద్ధి అభివృద్ధి వైపు నడిపిస్తున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీర్ల ఐలయ్య మీద అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేయడం తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి తగదు . మీరు 10 సంవత్సరాల క్రితం మీ వ్యక్తిగత జీవితాలు ఎట్లా ఉండెనో పది సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఎలా ఉన్నాయి అని గుర్తుంచుకోవాలి .బీర్ల ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఆలేరు నియోజకవర్గం అన్ని విధాలుగా ఆదుకున్న వ్యక్తి బీర్ల ఐలన్న అటువంటి వ్యక్తి మీదమీరు చేసిన ఆరోపణలు పది రోజుల్లో నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకోవాలి . ఇలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడితే ఆలేరులో తిరగకుండా ప్రజలు బుద్ధి చెబుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, తాజామాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు తండ శ్రీశైలం ,ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఎలగందుల మహేష్, సత్తిరెడ్డి ,బోడ శ్రీనివాస్, జెట్ట సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, జనవరి 10(తరంగాలు):**
సేవాలాల్ మహారాజ్ క్యాలెండర్ ఆవిష్కరించిన తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ ప్రచురించిన ఈ క్యాలెండర్ చాలా ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు విట్టల్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య, లచ్చిరాం నాయక్, మన్యా నాయక్, రమేష్ నాయక్, నరసింహనాయక్, చందు, భంగి, సీతారాం, బాలు, హీరాలాల్, మోహన్, లింగా, శ్రీనివాస్ ,హారి, శ్రీకాంత్, భాస్కర్, నవీన్, హరి, పంగ్య, మంత్య, నాగరాజు, కీర్య, ఆంజనేయులు, నరేష్, బిచ్చు, శ్రీను ,గణేష్, వినోద్, శ్రీకాంత్, రాజు, జగన్, నామా దేవెందర్, శంకర్, విజయ్, దేవేందర్, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో నారసింహుడి వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, జనవరి 10(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో జరిగిన"వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం గుండా లక్ష్మీసమేత నారసింహుడు భక్తులకు దర్శనమిచ్చారు.ఉత్తర రాజగోపురం నుండి బయటకు వచ్చి వైకుంఠ ద్వార దర్శనం ఇచ్చారు వైకుంఠనాథుడు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా పాల్గొని నారసింహుడి వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నరు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు, గుట్ట ఈఓ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి నుండి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు ఆరు నూతన సెటిల్ బస్సు సర్వీసులు ప్రారంభం



**ఆలేరు ఆర్సీ, జనవరి 10(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి బస్టాండ్ నుండి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు 6 నూతన సెటిల్ బస్సు సర్వీసులు శుక్రవారం రోజు ప్రారంబించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. గత నెలలో భువనగిరి బస్టాండ్ సందర్శించి ప్రయాణీకులతో, విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. హైదరాబాద్ నుండి వచ్చే బస్సులు భువనగిరి బస్టాండ్ లోపలికి రాకపోవటంతో ప్రయాణీకులకు ఇబ్బంది జరుగుతుందని తెలియజేసారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ తో ఆర్టీసీ అధికారులతో మాట్లాడి 6 నూతన సెటిల్ బస్సు సర్వీసులు ప్రారంబించారు. నూతన బస్సులు ప్రారంభం అయినందున ప్రయాణీకులు విధ్యార్థులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## మృతుని కుటుంబానికి కెహెచ్చ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం



**ఆలేరు ఆర్సీ, జనవరి 10(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన రాగీర్ అంజయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి మృతుని పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి ఫౌండేషన్ తరపున మృతుని కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బీసు ధనలక్ష్మి, సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, రంగ సత్యనారాయణ,జహంగీర్ గౌడ్, ఎండి అజీమ్, మజ్జిగ రాంబాబు, లోడి శ్రీశైలం, కొండపల్లి అబ్బ సాయిలు, పాశం శేఖర్ రెడ్డి, యాస కొండల్ రెడ్డి, యాస మహేందర్ రెడ్డి, గడ్డం సతీష్, లోడి ప్రదీప్, యాస రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో స్ట్రీట్ వెండర్స్ కు శాశ్వత స్థలాలు కేటాయించాలి

**-జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి డిమాండ్.**

**కేసముద్రం, జనవరి 10, (తరంగాలు)**
శుక్రవారం రోజున కేసముద్రం స్టేషన్ గాంధీ సెంటర్లో సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల నుండి గాంధీ సెంటర్లో స్ట్రీట్ వెండర్స్ జీవనోపాధికై చిరు వ్యాపారాలు చేస్తూ వారి వారి కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. త్వరలో మునిసిపాలిటీ కాబోతున్న సందర్భంగా కేసముద్రం స్టేషన్లో రోడ్డు విస్తరణలో భాగంగా స్ట్రీట్ వెండర్స్ ఉపాధి కోల్పోయే అవకాశం ఉన్నందున వారి జీవనోపాధికై రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న పాత



పోలీస్ స్టేషన్ ఆవరణలో వారికి స్థలాలు కేటాయించాలని అధికారులను కోరారు. అదేవిధంగా స్ట్రీట్ వెండర్స్,డెవలప్మెంట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఇస్లావత్ రాములు,భానోత్ రంగమ్మ, బాదావత్ కైక,ఎస్ కే రఫీ,రషీద్, నాగరాజ్, వెంకటేష్, అమిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణం అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడండి

**-అండర్ పాస్ నిర్మాణం కోసం ఈనెల 20న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ పిలుపు**



**ఆలేరు ఆర్సీ, జనవరి 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ దగ్గర జాతీయ రహదారి దాటడానికి తక్షణం అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అండర్ పాస్ నిర్మాణం కోసం ఈనెల 20న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవో భవన్ భువనగిరిలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు పాలకులు రోడ్లు వేస్తున్నప్పుడే ఆ రోడ్లను దాటడానికి అండర్ పాస్ నిర్మాణాలు చేపట్టకపోవడం వల్లనే వందలాదిమంది ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని ఆవేదన వెలుబుచ్చా. జాతీయ, రాష్ట్రస్థాయి రోడ్ల నిర్మాణం చేపడుతున్నప్పుడు ఆ రోడ్లు దాటి ఇతర గ్రామాలకు ప్రయాణాన్ని ఎట్ల కొనసాగిస్తారని ఒక అంచనాకు ఆనాడే రావలసి ఉండెనని కానీ అది ఏమి పట్టించుకోక రోడ్లు నిర్మాణం చేయడం వల్లనే ఈరోజు 40 గ్రామాల ప్రజలు నానా నరకయాతనపడుతు రోడ్డు దాటుతూ తమ ప్రాణాలు కోల్పోతున్నారని, గాయపడి వికలాంగులుగా మారుతున్నారని దీనితో ఆయా కుటుంబాలు అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం బాధ్యత తీసుకొని భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర వెంటనే అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేసినారు. జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ అనేకమంది రైతులు, కూలీలు, విద్యార్థులు, కార్మికులు, ప్రయాణికులు ప్రభుత్వ ఐటిఐ దగ్గర ఉన్న జాతీయ రహదారిని దాటుతూ ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసినారు. ప్రభుత్వము ప్రజల యొక్క ప్రాణాలు కాపాడే కాడ తగిన బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల అవసరాల కోసం రోడ్ల నిర్మాణము చేపట్టడం ఎంత ముఖ్యమో ఆ రోడ్లు దాటడానికి కూడా అండర్ పాస్ నిర్మాణాలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని సూచించారు. ఈనెల 20న పార్టీలకతీతంగా అండర్పాస్ నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని పెద్ద ఎత్తున ధర్నాలో మా పార్టీ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేస్తామని నిర్మాణం చేపట్టే వరకు సిపిఎం, ఇతర పక్షాలు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ముందుంటామని వారు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య, బి.ఎస్.పి రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, బిఆర్ఎస్ మండల, పట్టణ కార్యదర్శులు జనగాం పాండు, కిరణ్ , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, సిపిఎం భువనగిరి మండల, పట్టణ కార్యదర్శులు పల్లెర్ల అంజయ్య, మాయ కృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అబ్బాయిగాని వెంకటేష్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిపిఎం నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి, కొలుపుల వివేకానందు, కాంగ్రెస్ పార్టీ భువనగిరి మాజీ మండల అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండా అశోక్, వనం రాజు, మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, అండర్ పాస్ నిర్మాణం సాధన కమిటీ కో - కన్వీనర్ మందడి సిద్ధారెడ్డి, సిల్వేరు మధు ఆయా గ్రామాలకు సంబంధించిన మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు బోనగిరి రాములు, ఎస్ అశోక్, సిహెచ్ వెంకటమ్మ, ఆర్ భాగ్యలక్ష్మి, బి కొండల్ రెడ్డి, శివకుమార్, కే వెంకరెడ్డి, సిహెచ్ సత్యనారాయణ, బి రాములు, సైదులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల విప్లవ పోరాట మహాయోధుడు లెనిన్

**మహబూబాబాద్ బ్యూరో జనవరి 10 (తరంగాలు)**

ప్రపంచ పీడిత ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన విప్లవ మహా యోధుడు లెనిన్ అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు లెనిన్ శత వర్ధంతి సందర్భంగా జనవరి 21హైదరాబాదులో జరుగు సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారుజిల్లా కేంద్రమైన మహబూబాబాద్ లో మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జనవరి 21న హైదరాబాదులో జరుగు లెనిన్ శత వర్ధంతి పోస్టర్ను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ రష్యాలో జార్ చక్రవర్ దోపిడీ అణిచివేతలకు వ్యతిరేకంగా మట్టి మనుషులైన రష్యన్ ప్రజలను విప్లవకార్లుగా మార్చి ప్రపంచంలో మొట్టమొదటి విప్లవ సోషలిస్టు రాజ్యాన్ని ఏర్పాటు చేశాడని అన్నారు చిన్నతనం నుండి కష్టపడుతూ చదువులు కొని విలువైన పుస్తకాలను అద్భుతంగా రచనలు చేశారు లెనిన్ జీవితాంతం చేసిన కృషి రచనలు ప్రపంచ పీడిత ప్రజలకు మార్గదర్శక నిలుస్తాయని అన్నారు భారతదేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న సామ్రాజ్యవాద నయా ఉదారవాద ఆర్థిక విధానాలు దేశ ప్రజల మూలుగులను జలగల్లే పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కోట్లాదిమంది శ్రమజీవులు తమ శ్రమను అమ్ముకొన్న వస్తున్న సంపాదన తమ కుటుంబాల



పోషణకే సరిపోవటం లేదని అప్పుల పాలై ఆత్మహత్యలు లేదా వలసలు పోవడం జరుగుతుందన్నారు మరోవైపు దేశంలో క్రోనీ కాపిటల్ లిస్టులు దేశ సంపదలో 80%తమ సొంత సంపాదనగా మార్చుకోవటానికి మోడీ సర్కార్ సంపూర్ణంగా సహకరిస్తుందన్నారు రోజురోజుకి పెరుగుతున్న పేద ధనిక అంతరాలను నిర్మూలించడానికి లెనిన్ చూపిన సోషలిస్ట్ విప్లవమే ఏకైక పరిష్కారమని అన్నారు అందుకు లెనిన్ అన్ని వర్గాల పీడిత ప్రజలకు పోరాట దిక్సూచిలా నిలిచాడని కొనియాడారు సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 21న జరుగు లెనిన్ శతజయంతి సభకు మాస్ లైన్ ఆల్ ఇండియా కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ తోపాటుగా భార్గవ ఎన్ వేణుగోపాల్ కేజీ రామచంద్ర పోటు రంగారావు తదితరులు ప్రసంగించనున్నారని తెలిపారు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై దీనిని జయప్రదం చేయాలని కోరారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న,బిల్లా కంటి సూర్యం డివిజన్ నాయకులు ఉమ్మ గాని సత్యం, సంయుక్త మండలాల కార్యదర్శి పైండ్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ గద్దల దేవన్నకు నివాళులు

**-స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య**

**జఫర్గడ్ ప్రతినిధి జనవరి 10 (తరంగాలు):** హనుమకొండ జిల్లా కాజీపేట మండలం దర్గా కాజీపేట్ గ్రామంలో వరంగల్ ఏటునాగారం ఆర్గనైజర్ గా పనిచేసిన దర్గా కాజీపేట్ ముద్దుబిడ్డ గద్దల దేవన్న అలియాస్ కిరణ్ అనారోగ్యంతో మరణించగాహాజరై వారి మృతదేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ఈ సందర్భంగా మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ గద్దల దేవన్న అలియాస్ కిరణ్ వరంగల్ ఏటునాగారం ఆర్గనైజర్ గా పనిచేశారు పాలేరు నుంచి 40 సంవత్సరాలు విప్లవ పార్టీలో



కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎదిగి దేశంలో ఉన్నటువంటి పేద ధనిక వాళ్లు సమానత్వంగా జీవించాలని పోరాడిన నాయకుడు రైతుల కోసం ఎన్నో రైతాంగ పోరాటం చేసిన నాయకుడు ఈరోజు మన మధ్యలో లేడు అలాంటి గొప్ప నాయకునికి ఆశయం కొనసాగాలని కోరుకుంటూ విప్లవ నాయకునికి విప్లవజోహార్లు అర్పిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి తో పాటు అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల




**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 10, (తరంగాలు):** మోడల్ స్కూల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలయింది. ఆరవ తరగతిలో అన్ని సీట్లకు ఏడు నుంచి పదవ తరగతిలో మిగిలిన సీట్లను బట్టి ఏంపిక చేయడానికి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.దీనికి దరఖాస్తు చేసుకోవడానికి 06 -01 2025 నుంచి 28-2-2025 వరకు సమయం ఉందని జఫర్గడ్ మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేయడానికి ఓసి లకు రూపాయలు 200 బి సి ఎస్ టి ఎస్ సి పి.హెచ్.సి ఈడబ్ల్యూఎస్ వర్గాల వారికి రూపాయలు 150ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు 03-04-2025 ను హాల్ టికెట్లు ఇస్తారని పేర్కొన్నారు అన్ని తరగతులకు 13-04-2025 నా ప్రవేశ పరీక్ష జఫర్గడ్ మోడల్ స్కూల్ లోనే ఉంటుందని తెలిపారు. ఇంగ్లీష్ మీడియంలో బోధన ఉంటుందని నిష్ణతులైన ఉపాధ్యాయులు బోధిస్తారని ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ మధ్యాహ్న భోజనం వోకేషనల్ విద్యా మంచి వాతావరణం లో పాఠశాల భవనం వాన్యమైన తరగతి గదులు లాభాలు గ్రంథాలయం త్రాగునీటి సౌకర్యం ఉన్నాయని తెలిపారు ఉత్తమ ఫలితాలు సాధించడంలో మోడల్ స్కూల్లు ముందంజలో ఉన్నాయని విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 10, (తరంగాలు):** భక్తులు పరమపవిత్రంగా భావించే ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రామాలయంలోకి భక్తులు ఉత్తర ద్వారంగుండా మహావిష్ణువు దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి రోజునశ్రీ మహా విష్ణువు గరుఢవాహనంపై మూడుకోట్ల దేవతలతో కలిసి భూలోకానికి విచ్చేసి భక్తులకు దర్శనమిస్తుంటారని భక్తుల నమ్మకం.ఈ ముక్కోటి ఏకాదశినే వైకుంఠ ఏకాదశిగా పిలుస్తుంటారు.ఈ ముక్కోటి ఏకాదశి వెయ్యి ఏకాదశిలతో సమానమని,ఈ రోజు మహావిష్ణువును దర్శించుకొనిఉపవాసం ఉండే భక్తులకు కార్యసిద్ధి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పొడిచేటి వెంకటాచార్యులు, ఆర్యవైశ్య సంఘం జోన్ చైర్మన్ గందె సోమన్న, సంఘం మండలశాఖ అధ్యక్ష కార్యదర్శులు అంచూరి యుగంధర్ -కమల,దాంశెట్టి సోమన్న,బోనగిరి శ్రవణ్ కుమార్ , గందే మురళి, సుధీర్,ప్రశాంత్, వెంకన్న, ఇమ్మడి అశోక్, అంచురు సురేష్ ,రాజయ్య,పట్టపూర్ దాస్, మెరుగు రాజు,మామిడాల మధు, జ్యోతి యాకయ్య, బైరికృష్ణ,భక్తులు స్వామివారి కృపకు తదితరులు హాజరయ్యారు.

# డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**కేసముద్రం, జనవరి 10, (తరంగాలు)** డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ జడ్పిహెచ్ఎస్ కేసముద్రం ( స్టేషన్ )పాఠశాలలో డి టి ఎఫ్ శ్రేణులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని



క్యాలెండర్ ఆవిష్కరణను చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.భీముడు మాట్లాడుతూ... ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు విపరీతముగా పెరిగిపోతున్నాయనీ,ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ ఐదు డిఏలు మరియు పిఆర్సి నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులు ఉపాధ్యాయులకు సంబంధించిన జిపిఎఫ్,టి ఎస్ జి ఎల్ ఐ,సరెండర్,మెడికల్ రీయంబర్స్మెంట్ తదితర అమౌంటు రెండు సంవత్సరముల నుండి నగదు రాకుండా ఉద్యోగులు ఉపాధ్యాయులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.ఎన్నో హామీలిచ్చి వచ్చిన ఈ ప్రభుత్వం ఇకనైనా ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.మండల బాధ్యులు కీర్తి నాగయ్య మాట్లాడుతూ ఉద్యోగుల యొక్క పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించి సి పి ఎస్ ను ను రద్దు చేయాలని కోరారు.అలాగే ఎన్ ఈ పి 2020 పాలసీని వెంటనే విరమించుకోవాలనీ,ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించకపోతే దశలవారీగా ఉద్యమాలు చేయడానికి వెనుకాడబోమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాజు,గంగుల శ్రీనివాస్,జిల్లా కౌన్సిలర్ కీర్తి నాగయ్య, డి.రవీందర్,ఎస్ రవి,వి.హరికిషన్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెండు ప్రగతిశీల మహిళా సంఘాల విలీనం ( పి ఓ డబ్ల్యు)






**మహబూబాబాద్ బ్యూరో జనవరి 10 (తరంగాలు )**

జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య భవన్లో రెండు సంఘాలను విలీనం చేస్తూ తీర్మానం చేసుకోవడం జరిగింది. సంఘం నూతన జిల్లా అధ్యక్షురాలుగా పగిడిపాల తిరుపతమ్మ, నూతన ప్రధాన కార్యదర్శిగా ఊకె పద్మలను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా తిరుపతమ్మ,పద్మలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళలకు నెలకు 2500 ఇస్తామని చేసిన వాగ్దానాన్ని అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయలేదని, వెంటనే దానిని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని వారు ఆరోపించారు. మహిళల నెలవారి 2500 వందల రూపాయలతో పాటు మిగతా హామీలన్నిటిని అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 20న జరుగు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు ప్రగతిశీల మహిళా సంఘాల రాష్ట్ర స్థాయి విలీన సభ 24-1-2025న మంచిర్యాల పట్టణంలో జరగబోతున్నదని విలీన సభను విజయవంతం చేయాలని తిరుపతమ్మ పద్మలు కోరారు. ఈకార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు బట్టుబిన్నమ్మ, గుజ్జు కృష్ణవేణి, బొల్లం సోమక్క, ఉపేంద్ర సహాయ కార్యదర్శులు ఎండి కవిత, వజ్జ సమ్మక్క, పొన్నం రమ పీఓడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆగబోయిన నర్సక్క, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిన్నం లక్ష్మి తుడుం అనురాధ జిల్లా కార్యవర్గ సభ్యులు సుజాత, శివ్వారపు శారద,రమణ తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి ముగ్గుల పోటీలు ప్రారంభించిన వ్యవసాయం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



**కేసముద్రం,జనవరి 10, (తరంగాలు)**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల ఆదర్శ పాఠశాల ఆవరణంలో ముగ్గుల పోటీ నిర్వహించారు.అందులో భాగంగా సంక్రాంతి సాంప్రదాయాలు గంగిరెద్దులు,భోగిమంటలు,గొబ్బెమ్మలతో అలంకరించి విద్యార్థులు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు.అలాగే ఉత్తరాయణం నుంచి దక్షిణాయంలోకి ప్రవేశించి మకర రాశిలోకి రావడంలో సంక్రాంతి పండుగ చాలా గొప్పదని కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు దయాకర్,గండి శ్రీనివాస్, చందా గోపి మరియు అమ్మ పాఠశాల చైర్మన్ శిరీష,స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్,ఉపాధ్యాయులు నరసయ్య ,సురేందర్, వీరబాబు, దుర్గాప్రసాద్, చంద్రశేఖర్, శ్వేత ,శ్రీదేవి, ప్రవళిక, కరుణాపాయి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట సిద్ధార్థ లో గురుకుల హైస్కూల్లోముగ్గుల పోటీలు



**తెలంగాణ జనవరి 10 చెన్నారావుపేట**

చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో సంక్రాంతి పర్వదిన సందర్భంగా ఈ నెల 11 న (శనివారం) మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగుతుందని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో నిర్వహించే ఈ ముగ్గుల పోటీలో పాల్గొనే మహిళలకు మొదటి బహుమతి రూ.3016. రెండవ బహుమతి రూ.2016.. మూడవ బహుమతి రూ.1016. కన్సోలేషన్ బహుమతులను ముగ్గురికి..రూ.516లను అందించబడును. అదేవిధంగా ప్రతి ఒక్కరికి బహుమతి అందించడం జరుగుతుంది.మధ్యాహ్నం 1 (ఒంటి)గంట నుండి ముగ్గుల పోటీలను ప్రారంభించడం జరుగుతుంది. ఆసక్తి గల మహిళలందరూ మధ్యాహ్నం 12 గంటలకు తమ పేర్లను నమోదు చేసుకోగలరు. ముగ్గులకు కావలసిన రంగులు తీసుకొని రాగలరు.

# రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి





**-అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ**

**-రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు**

**-ప్రమాదాలు జరిగితే దగ్గరిలోని ఏ ఆసుపత్రికి తరలించాలో మ్యాపింగ్ చేయాలి**

**-ఎన్.హెచ్.పై ప్రమాదం జరిగితే 1033 సంప్రదించాలి**

**-ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డు ఉండాలి**

**-రద్దీ ఉన్న ప్రాంతాల్లో రోడ్డు ఆక్రమణలు తొలగింపు రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమావేశంలో అదనపు కలెక్టర్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రజల్లో అవగాహన కు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద తప్పనిసరిగా స్కూల్ జోన్ సంబంధిత బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లాలోని జాతీయ రహదారులు,మెయిన్ రోడ్డులలో అధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను మార్క్ చేసుకొని,ప్రమాదాలు జరిగితే దగ్గరిలోని ఏ ఆసుపత్రికి తరలించాలి అనే విషయమై మ్యాపింగ్ చేయాలని,యాక్సిడెంట్ స్పాట్ సమీపంలోని ఆసుపత్రులలో కనీస అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా బలోపేతం చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే 1033 కు ఫోన్ చేయాలని,దీనిపై ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను,యాక్సిడెంట్ ప్రోన్ ఏరియా స్టిక్కర్లను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఆర్టీసీ బస్సులు బస్ స్టాప్,బస్ బే ల వద్ద ఆపేలా డ్రైవర్లకు సూచనలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రభుత్వంలోని డ్రైవర్లు,ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కల్పించాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అంబులెన్స్ వచ్చేందుకు ఆటో అడ్డ వద్ద ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో రోడ్లపై ఆక్రమణలు ఉంటే వాటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.హెల్మెట్ ధరించకపోవడం,త్రిబుల్ రైడింగ్,మద్యం తాగి వాహనం నడపడం,సీట్ బెల్ట్ ధరించకపోవడం,మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం,అతివేగం వంటివి ప్రమాదకరమని,చట్ట ప్రకారం నేరమని ప్రజల్లో అవగాహన కల్పించి,చైతన్యం తేవాలన్నారు.ఈ సమావేశంలో ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత,డిపిఓ ఆశాలత,డిఎం&హెచ్ఓ డా.కళావతి బాయి,ఆర్టీవో వెంకటరమణ,ఏసీపీ శ్రీనివాసులు,విద్యా శాఖ ఆర్ఎంఓ రాజశేఖర్,జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆర్ఎంఓ డా.రాంబాబు,లారీ ఓనర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రఘురాం ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం,వేం,ఎమ్మెల్యే,ఎంపీ చిత్రపటాలకు క్షీరాభిషేకం

**-పాలిటెక్నిక్ కళాశాలకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**

**-మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి**



**కేసముద్రం,జనవరి 10, (తరంగాలు)**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,సీఎం ప్రధాన సలహాదారులు(ప్రజా వ్యవహారాలు)వేం నరేందర్ రెడ్డి,మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్,ఎంపీ బలరాం నాయక్ ల చిత్రపటానికి మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి పాలాభిషేకం నిర్వహించారు.కేసముద్రం మండలానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపి,అనంతరం వారి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు ఏర్పాటుకు కృషిచేసిన ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి,ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్,పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ కి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,పిసిసి సభ్యులు దస్రు నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మురళి, వేముల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ వసంత రావు, దామరకొండ ప్రవీణ్, మాజీ ఉపసర్పంచ్ భనోత్ వెంకన్న, భూలోక రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్,ఎండీ తజొద్దీన్,రామచంద్రు, కటం రామ్ రెడ్డి,కనుకూల రాంబాబు, కుమార్,శ్రీనివాస్,శేఖర్ రెడ్డి,హరి కృష్ణ,అరున్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన.

**-ఎం పి డి ఓ. నరసింహమూర్తి**





**నల్లబెల్లి,జనవరి 10,తరంగాలు :**

నల్లబెల్లి మండలం, నాగరాజుపల్లి, పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో, హెడ్మాస్టర్ కర్ణ కంటి రామ్మూర్తి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ఎంపిడిఓ నరసింహమూర్తి , ఎంఈఓ అంబి వసంత ముఖ్య అతిథులుగా హాజరై పాఠశాల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వీరితోపాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, మాజీ సర్పంచులు గోనె శ్రీదేవి, ఆసం చంద్రమౌళి, నాగరాజుపల్లి, మామిండ్లవీరయ్యపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శులు డాక్టర్ విష్ణు సుధాకర్ పాఠశాల సహోపాధ్యాయులు ఉడుత రాజేందర్ , కునమళ్ల రాజన్ బాబు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపిడిఓ నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఫోటోలతో క్యాలెండర్ లను తయారుచేయించడమే కాకుండా ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా నూతనంగా ఉపాధ్యాయుడిగా నియామకమై, తాను తీసుకున్న మొదటి జీతం నుంచి క్యాలెండర్స్ అందజేసిన ఉపాధ్యాయుడు రాజన్ బాబు ను ప్రత్యేకంగా అభినందించి, సన్మానించి, ఆశీర్వదించారు.

# పచ్చల కట్ట సోమేశ్వరాలయం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం





**-పాల్గొన్న ఎంఎల్ఏ కుంభం**
**-చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కొల్లూరి రాజు**

**ఆలేరు ఆర్సీ, జనవరి 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని అతి ప్రాచీన స్వయంభు శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర ఆలయం పాలకమండలి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శుక్రవారం రోజు బోనగిరి శాసనసభ్యులు కుంభమనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్పెక్టర్ మేకల లక్ష్మి నూతన పాలకమండలి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించి అనంతరం చైర్మన్ గా కొల్లూరి రాజు చేత ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఆలయ చైర్మన్ గా కొల్లూరి రాజు సభ్యులుగా బచ్చు రాజేంద్రప్రసాద్ సోమ రవీందర్ రెడ్డి నరాల జంగయ్య యాదవ్ కాలియా స్వాతి ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నూతన పాలకమండలికి శుభాకాంక్షలు తెలియజేసి ఆలయ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని ఆలయ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. పాలక మండలి సభ్యులు ఎంఎల్ఏ ని ఘనంగా సన్మానించడం జరిగింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాలకమండలి చైర్మన్ మరియు సభ్యులను ఈ సందర్భంగా పలువురు సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కానుకుంట్ల రేఖా బాబురావు, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఆవేస్ చిస్తీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, నాయకులు దర్గాయి హరిప్రసాద్ , మంగ ప్రవీణ్ ,గుర్రాల శ్రీనివాస్, దేవరకొండ నరసింహ చారి పిట్టల బాలరాజ్ మచ్చ నరసింహ చల్లగురుగుల రఘుబాబు పడిగల ప్రదీప్ ఎండి మజార్ డాకూరి ప్రకాష్ గ్యాస్ చిన్న కాకునూరి మహేందర్, దర్గా ఈ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 118 మంది కన్నె స్వాముల శబరి యాత్ర



**కేసముద్రం, జనవరి 10, (తరంగాలు)** కేసముద్రం స్టేషన్ కు చెందిన చింత నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని 118 మంది అయ్యప్ప దీక్ష చేపట్టిన కన్నె స్వాములు, 13 మంది గురు స్వాములను శబరి యాత్ర కు శుక్రవారం తరలివెళ్లారు. కేసముద్రం శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో పలువురు అయ్యప్ప స్వాములకు ఇరుముడి ధరింపజేసి శబరిమల కు బయలుదేరారు. రాష్ట్రంలోనే తొలిసారిగా కేసముద్రం ప్రాంతం నుండి 118 మందిని శబరిమల యాత్రకు వెళ్ళడం విశేషం. ఈ కార్యక్రమంలో అయ్యప్ప అన్నదాన సేవా సొసైటీ బాధ్యులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుకుల మాదిగల మండే గుండె చప్పుడు మహా ర్యాలీ






**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** 16.1.2025 ఉదయం 11 గంటలకు ఏనుకూరు మండల కేంద్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మహాసభను ఏర్పాటు చేయడం జరిగింది.ముఖ్యఅతిథిగా ఉద్యమ పోరాటాల సూర్యుడు మందకృష్ణ మాదిగ అన్న వస్తున్నారు.వైరా మండలంలో ఉన్న మాదిగ ప్రజానీకం సంకకు డప్పుకేసుకుని మాదిగ బిడ్డలు కృష్ణన్న సభకు ఏనుకూరు తరలిరావాలని,తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయించుకునే పోరాటానికి మాదిగలు తాడో పేడో తేల్చుకోవడానికి ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతులు మాదిగ జాతి బిడ్డలు కదిలి రావాలని,వైరా మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కోట కోటేశ్వరరావు మాదిగ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి కారుమంచి వెంకన్న.కంచర్ల వెంకటేశ్వర్లు.కర్ష రమేష్. ఇండ్లవెంకటేశ్వర్లు. మోదుగు రమేష్. ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.సామాజిక ఉద్యమ నమస్కారాలతో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి వైరా మండల కమిటీ.

# రాజకీయ పార్టీలకతీతంగా బీసీలు ఐక్యంగా ఉద్యమించాలి

**-చింతకింది కుమారస్వామి**




**నల్లబెల్లి,జనవరి 10,తరంగాలు :** నల్లబెల్లి చట్టసభల్లో. విద్యా. ఉద్యోగాలలో. బీసీల వాటా బీసీలకు.ఇవ్వాల్సిందేనని. బీసీలు హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని.బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది. కుమారస్వామి. అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో.బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో .చీకటి ప్రకాష్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశంనిర్వహించారు.ఈ సమావేశంలో చింత కింది. కుమారస్వామి. మాట్లాడుతూ . బీసీలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం . బీసీలకు స్థానిక సంస్థల్లో, 42శాతం కాకుండా,రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన కులగణన ప్రకారమే రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు ,లేకపోతే చేసిన బీసీ కులగణనకు విశ్వసనీయత ఉండదన్నారు .రాబోయే రోజుల్లో చట్టసభల్లోనూ,విద్యా, ఉద్యోగాలలోనూ, బడ్జెట్లో బీసీల వాటా బీసీలకు ఇవ్వాల్సిందే అన్నారు, బీసీ హక్కుల సాధన సమితి నిర్మాణం బాధ్యులు, జిల్లా గౌరవ అధ్యక్షులు గోవర్ధనా చారి మాట్లాడుతూ, బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం ద్వారానే బీసీల హక్కులు సాధించబడతాయన్నారు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులజనగణన చేపట్టడానికీ బలమైన బీసీ ఉద్యమం నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు..రాజకీయ పార్టీలకతీతంగా బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలనీ అన్నారు. ఉచిత పథకాలు పక్కన పెట్టి అందరికీ ఉచిత విద్యా, వైద్యం కోసం, తమ హక్కుల సాధన కోసం గ్రామాలు వారిగా బీసీ కమిటీలు పూర్తి చేసి మండల కమిటీ ఎన్నుకోవడానికి అడహక్ కమిటీ వేయడం జరిగింది అన్నారు. ఈ కమిటీలో చీకటి ప్రకాష్ కన్వీనర్ గా, వైనాల వీరాస్వామి, బోగ భద్రయ్య ఓదెల రవి, కడియాల మనోహర్ మామిండ్ల మోహన్ రెడ్డి,కొన్కటి వీరమల్లు,సురబోయిన రాంబాబు, ముత్తనేని అశోక్, మేడిపల్లి రాజు గౌడ్ వక్కల తిరుపతి, కో కన్వీనర్ లుగా ఎన్నుకొన్నారు, సభ్యులుగా జక్కుల భగత్ బొడిగె వంశీ,కోల లింగయ్య,క్యాతం సునీల్,కడియాల క్రాంతి,వైశాలి సారయ్య, శ్రీహరి, శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

# ఎదురు ఎదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు





**తరంగాలు జనవరి 10 చెన్నారావుపేట** మండలంలోని ఉప్పరపల్లి చెన్నారావుపేట రహదారి మధ్యలో ఈర్యతండ సమీపంలో రెండు ఎదురెదురుగా వస్తున్న బైకులు ఢీకొని ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయినవి ఇందులో కోనాపురం కల్ నాయక్ తండ చెందిన గుగులోతు.నిమ్మ -నర్సమ్మ .వారి కూతురు గుగ్గులోతు- వసంత కి .తలకు తీవ్రమైన గాయమైంది మరియు ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మడి పెద్ది సోమయ్య -యాకమ్మ .వారి చిన్న కుమారుడు. నవీన్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయినవి సంఘటన స్థలంలో ఉన్న వ్యక్తులు 108కు సమాచారం ఇవ్వగా చెన్నారావుపేట 108 వెహికల్ సంఘటన స్థలానికి చేరుకొని ఆ ఇద్దరు వ్యక్తులకు ప్రథమ చికిత్స చేసి నర్సంపేట గవర్నమెంట్ హాస్పిటల్ కి 108 ఈఎంటి రాజేంద్రప్రసాద్ పైలట్ అజీజ్ పాషా సిబ్బంది తరలించారు

# మోకాళ్లతో మెట్లెక్కి ఎమ్మెల్యే ఏడుకొండల వెంకన్న దర్శనం

**-మానుకోట ప్రజలపై బాలాజీ ఆశీస్సులు ఉండాలి**
**-ప్రజలకు మరింత సేవచేసే బలమివ్వు స్వామీ**
**-మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్**



**మహబూబాబాద్ బ్యూరో, జనవరి 10, (తరంగాలు)** మానుకోట ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లలని అందుకు తిరుపతి వెంకన్న ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ ఆకాంక్షించారు.వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం నాడు తిరుపతి బాలాజీ సన్నిధిలో సకుటుంబసమేతంగా మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలకు మరింత సేవచేసే బలమివ్వాలని కష్టతరమైన మెట్లమార్గంలో మోకాళ్లపై మెట్లు ఎక్కి తన భక్తిప్రవత్తతను చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ ఈరోజు శ్రీ మహావిష్ణువు గరుడ వాహనదారుడై ముక్కోటి దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడని అన్నారు. ఇంతటి విశిష్టత కలిగిన ఈరోజు నానియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో పచ్చగా ఉండాలని ఆర్థికంగా పురోగమించాలని భగవంతుణ్ణి వేడుకున్నానన్నారు.మానుకోట అభివృద్ధికోసం అహర్నిశలూ కృషిచేస్తున్న నేను నాకోసం పనిచేసిన ప్రతికార్యకర్తనూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.కష్టాలూ కన్నీళ్లు,పేదరికం నుండి స్వశక్తితో ఎదిగి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన నాకు ప్రజాలసమస్యలు తెలుసన్నారు.విధ్వంసపు పాలననుండి విముక్తి పొందిన మానుకోటలో మౌళికవసతులకల్పనతో పాటు విద్యాకేంద్రంగా, వాణిజ్యపరంగా అభివృద్ధి పరిచే ప్రణాళికలు రచిస్తున్నానన్నారు. సంక్షేమపథకాల అమలులో పారదర్శకంగా వ్యవహరిస్తూ అన్నివర్గాల అభ్యున్నతికి కృషిచేస్తున్నానన్నారు .ప్రతి కార్యకర్త,పార్టీ శ్రేణులు అంతాకలిసి గడపగడపకూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును తెలియజెయ్యాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చెయ్యాలని ఆదిశగా పార్టీ నాయకులు కదంతొక్కాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్ అంటే ఒక నియోజకవర్గమే కాదని అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ గా మార్చి తెలంగాణకే మకుటాయమానంగా మార్చి చరిత్ర సృష్టిస్తామని ఈ సందర్భంగా అన్నారు.


తరంగాలు
Tharangalu Daily News Paper

# కొమ్మాల దేవాలయంలో ఘనంగా ఉత్తర ద్వార దర్శనం

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న విరాటి రవీందర్ రెడ్డి దంపతులు**

**జిల్లా నాయకులు సాయిలి.ప్రభాకర్**





**వరంగల్, జనవరి 10, తరంగాలు:** వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మాల శ్రీలక్ష్మీనర సింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఉత్సాహంగా భక్తులతో ఉదయం 5 గంటల నుంచి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు జరిపారు. ముక్కోటి ఏకాదశి రోజు శ్రీలక్ష్మీనరసింహస్వామి నీ ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటారని తెలిపారు గోదకల్యాణంలో పాల్గొన్న దేవాదాయ శాఖ మాజీ చైర్మన్ విరాటి రవీందర్ రెడ్డి దంపతులు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మాల మాజీ ఉప.సర్పంచ్ సాయలి. ప్రభాకర్ దేవస్థాన మాజీ చైర్మన్ వీరాటి. లింగారెడ్డి కొమ్మిడి రాజేష్ సర్పంచ్ బోడకుంట్ల ప్రకాష్ దేవాలయ ప్రధాన అర్చకులు రామాచార్యులు ఫణిందర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు. 14 న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గోదా కళ్యాణం, కొమ్మాల ఆలయం ప్రధానఅర్చకులు పూజారి కాండూరి. రామాచార్యులు , మంగళవారం రోజున అత్యంత వైభవంగా వేదమంత్రాలతో గోదా కళ్యాణం నిర్వహిస్తున్నాం అన్నదాన కార్యక్రమం జరుగుతుంది కావున భక్తులందరూ వచ్చి గోదా కళ్యాణం లో కృప పొందాలని ప్రధాన పూజారి రామాచార్యులు కోరారు.

# బిజెపి నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులుగా.

**తడుక.వినయ్ గౌడ్.**



**నల్లబెల్లి, జనవరి 10, తరంగాలు:** భారతీయ జనతా పార్టీ నల్లబెల్లి మండల నూతన అధ్యక్షులుగా మండల కేంద్రనికి చెందిన తడుక వినయ్ గౌడ్ ను రాష్ట్ర బీజేపీ పార్టీ ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ అధ్యక్షుడి గా బాధ్యతలు ఇచ్చినందుకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కిషనరెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రానాప్రతాప్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# మనుమయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**మహేశ్వరం తరంగాలు** తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం విశ్వకర్మ మనుమయ సంఘం రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు ఆదిమూలం వెంకటాచారి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం మనుమయ సంఘం నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన దంతోజు ప్రభాకరాచారి, ప్రధాన కార్యదర్శిగా కానోజు బాలీశ్వరాచారి, ఉపాధ్యక్షుడుగా వడ్ల చంద్రమౌళి చారి, ప్రచారకార్యదర్శిగా వడ్ల మోహన చారి, కోశాధికారిగా వల్లోజు బ్రహ్మచారి, సహాయ కోశదికారిగా నారోజు ప్రసాద్ చారి, ముఖ్య కార్యాదర్శిగా కమ్మరి మచెందరా చారి, సంయుక్తకర్యదర్శిగా మడుపోజు శ్రీనివాస చారి, సహాయకార్యదర్శి:వడ్ల ఈశ్వరాచారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరం నియోజవర్గంలో మనుమయుల ఐక్యత మరియు మనుమయ సంఘం అభివృద్ధి చెందే దిశగా,అందరినీ కలుపుకుపోతూ ముందుకు సాగుతామని వారు తెలిపారు.

# ఐక్య పోరాటాలతోనే హక్కులు సాధ్యం

**-మోకు దెబ్బ రమేష్ గౌడ్**



**నల్లబెల్లి,జనవరి 10,తరంగాలు :** రాజకీయాలకు అతీతంగా గౌడ కులస్తులు ఐక్య పోరాటాలు చేసినప్పుడే తమ హక్కులు సాధ్యమవుతాయని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నల్లబెల్లి మండల కేంద్రం లోని గౌడ కులస్తుల ఆరాధ్యుడైనా శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయం ఆవరణలో మోకు దెబ్బ నూతన సంవత్సరం 2025 క్యాలెండరు ను శుక్రవారం మోకుదెబ్బ రమేష్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు తమ సమస్యల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గౌడ కులస్తుల ఐక్యత కోసం మోకుదెబ్బ వెన్నంటి ఉంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడ కులస్తులు అత్యధిక స్థానల్లో పోటీ చేయడంతో పాటు గెలిచి తమ సత్తా చాటాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే గౌడ అభ్యర్థులను గౌడ కులస్తులు ఓటీసి గెలిపించి ఐక్యతను చాటాలాన్నారు. గౌడ కులస్తుల ఐక్యత కోసం మోకుదెబ్బ కృషి చేస్తుందని పేర్కొన్నారు. గౌడ కులస్తులు రాజకీయ, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. నియోజకవర్గంలో బీసీ లలో మెజారిటీ సామాజిక వర్గమైన గౌడ కులస్తులు ఐక్యత లేని కారణంగా అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్యంగా ఉండి మన హక్కులు మనం సాధించుకోవాలని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. మోకుదెబ్బనల్లబెల్లి మండల అధ్యక్షులు మేడిపల్లి రాజు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల దేవేందర్ గౌడ్, జిల్లా నాయకులు తడుక అశోక్ గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చిక రవీందర్ గౌడ్,మండల కోశాధికారి ముత్యాల కుమార్ గౌడ్,కోటగిరి నారాయణ గౌడ్,పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్,మండల ప్రచార కార్యదర్శి ముత్యాల రాజేందర్ గౌడ్, నాగపూరి సాగర్ గౌడ్, సట్ల రమేష్ గౌడ్,చిత్ర రమేష్ గౌడ్,నల్ల బెల్లి, నాగరాజు పల్లి, కన్నారావు పేట, రామతీర్థం, గుండ్ల పహాడ్,గాదెగోని రమేష్ గౌడ్, ఉట్కూరి రమేష్ గౌడ్,సట్ల వెంకట్ గౌడ్,తండ రాజు గౌడ్,కంకటి రమేష్ గౌడ్, ముత్యాల సాంబయ్య గౌడ్, ఎరుకొండ రాజాలు గౌడ్, తడుక బీం గౌడ్, మేడిపల్లి ఐలయ్య గౌడ్, నాతి రాజేందర్ గౌడ్, చుక్క సాంబయ్య గౌడ్, గాదెగోని శ్రీధర్ గౌడ్, కొయ్యల అశోక్ గౌడ్, బూర రామన్న గౌడ్, సుధగాని శంకర్ గౌడ్,నాతి వినయ్ గౌడ్, మేడిపల్లి లక్ష్మయ్య గౌడ్, ఉట్కూరి కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతునేత జగ్జత్ సింగ్ దాల్లేవాల్ దీక్ష కు మద్దతుగా.

**-కూసుమంచి మండల కేంద్రంలో రైతు దీక్ష.**



**పాలేరు ఆర్సీ.10జనవరి (తరంగాలు)** రైతునేత జగ్జత్ సింగ్ జీ బి దాల్లేవాల్ కు మద్దతుగా.. శుక్రవారం మండల కేంద్రంలో సీపిఎం, తెలంగాణ రైతు సంఘంల ఆధ్వర్యంలో రైతు దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అవలంబించే విధానాల వల్ల వ్యవసాయం చేస్తున్న రైతులు సంక్షేమంలో నెట్టబడుతున్నారని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి దేశంలో రోజురోజుకు రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యవసాయం చేసే రైతులకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అలానే 46 రోజుల నుండి వ్యవసాయ పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్, పంజాబ్- హర్యానా సరిహద్దులోని ఖనేరీ లో 46 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జత్ సింగ్ దాల్లేవాల్ ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు తోటకూరి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్, శీలం గురుమూర్తి, రమణారెడ్డి, వెంకటేశ్వరరావు, గన్య నాయక్, పాపయ్య, బడేటి శీను, ఉపేందర్, మాధవరావు, రవి, వెంకన్న, కట్టా రంగయ్య, రాధాకృష్ణ ,వెంకటయ్య,రూప్లా నాయక్, నవీన్, సంఘీభావంగా.. రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్రామయ్య, వీరయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు.





**-ఉత్సాహంగా అందమైన రంగవల్లులు వేసి, ఉల్లాసంగా పతంగులు ఎగరేసిన విద్యార్థులు**



**తరంగాలు జనవరి 10 చెన్నారావుపేట** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా రకరకాల రంగవల్లులు వేశారు. పతంగులను సొంతంగా తయారుచేసుకుని వచ్చి చాలా ఎత్తుకు ఎగురవేశారు. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను గురించి ఉపాధ్యాయులు పిల్లలకు వివరించారు. ఈ సందర్భంగా ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ మాట్లాడుతూ సంక్రాంతి రోజున సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తాడని, దీనినే మకర సంక్రమణం అంటారుని, ఇది రుతు మార్పు సూచికగా పరిగణించ బడుతుందని తెలిపారు. దక్షిణాయనం నుండిఉత్తరాయణం ప్రారంభమవుతుందని హెచ్ఎం జయ తెలిపారు. ఇది ప్రకృతి శక్తుల పునరుత్తేజానికి సూచిక అని,సంక్రాంతి పండుగ రైతుల పండుగగా కూడా ప్రసిద్ధిపొందిందన్నారు. పంటల కాలం పూర్తవడంతో, పండ్లను సేకరించేందుకు, ఆహ్లాదంగా సంబరాలు చేసుకోవడానికి రైతులకు ఇది నూతన ఉత్సాహాన్ని అందిస్తుందని, రంగవల్లులతో, గాలిపటాల ఎగురవేతతో, పిండి వంటలతో ఉత్సాహంగా ఈ పండుగ చేసుకోవాలని విద్యార్థులను కోరారు. రంగవల్లులు, పతంగుల పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు తేజావత్ జయతో పాటు ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీ రావు, సిహెచ్ మాధవి, ఉదయ్ కుమార్, మొగిలి, సుందర్, కె. మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ ఇందిర పాల్గొన్నారు.

# బిజినెస్

## టీసీఎస్‌లో ఐదువేల ఉద్యోగుల తగ్గుదల

### -క్యూ3లో రూ.12,380 కోట్ల లాభాలు




న్యూఢిల్లీ: దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)లో భారీగా ఉద్యోగులు తగ్గారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 5,000 మంది ఉద్యోగులు తగ్గారు. ఇదే విషయాన్ని ఆ సంస్థ స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో తెలిపింది. దీంతో డిసెంబర్ ముగింపు నాటికి మొత్తం ఉద్యోగుల సంఖ్య 6,07,354గా నమోదయ్యింది. క్రితం క్యూ3లో కంపెనీ నికర లాభాలు 12 శాతం పెరిగి రూ.12,380 కోట్లుగా చోటు చేసుకున్నాయి. ఇంతక్రితం ఏడాది 2023-24 ఇదే త్రైమాసికంలో రూ.11.058 కోట్ల లాభాలు ప్రకటించింది. గడిచిన క్యూ3లో కంపెనీ మొత్తం ఆదాయం 5.6 శాతం పెరిగి రూ.63,973 కోట్లకు చేరింది. డిసెంబర్ త్రైమాసికం ఫలితాల సందర్భంగా ఒక్కో షేరుకు రూ.10 మధ్యంతర డివిడెండ్‌తో పాటు, రూ.66 చొప్పున స్పెషల్ డివిడెండ్ చెల్లిం చనున్నట్టు టీసీఎస్ తెలిపింది. దీనికి జనవరి 17న రికార్డు తేదీగా తీసుకోనున్నట్టు పేర్కొంది. ఫిబ్రవరి 3న చెల్లింపులు జరుగుతాయని పేర్కొంది.

## శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో దిగజారిన భారత్ ర్యాంక్..!

ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో భారత్ 85వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 80వ స్థానంలో ఉండగా.. ఈ సారి ఐదు స్థానాలు దిగజారింది. వీసా రహితంగా ట్రావెల్ చేయగలిగిన గమ్యస్థానాల ఆధారంగా హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2025 ఈ ర్యాంకింగ్స్‌ను ఇచ్చింది. మొత్తం 199 దేశాల్లో అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితాను ప్రకటించింది. ఈ జాబితా ప్రకారం భారత పాస్‌పోర్టుతో 57 దేశాలకు వీసా లేకుండానే ప్రయాణించే వీలుంది. ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ఇచ్చిన డేటా ఆధారంగా ఈ ర్యాంక్‌లను ప్రకటించింది. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితాలో సింగపూర్ తొలి స్థానంలో నిలిచింది. ఈ దేశ పాస్‌పోర్టు కలిగిన వారు వీసా లేకుండానే 195 దేశాలకు వెళ్లొచ్చు. సింగపూర్ తర్వాత జపాన్ రెండో స్థానంలో నిలిచింది. ఈ దేశ పాస్‌పోర్టుతో వీసా లేకుండానే 193 దేశాలను




చుట్టేయొచ్చు. ఇక ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, దక్షిణ కొరియా, స్పెయిన్ దేశాలు మూడో స్థానంలో నిలిచాయి. ఈ దేశాల పాస్‌పోర్టుతో వీసా లేకుండా 192 దేశాలను సందర్శించొచ్చు. ఆ తర్వాత ఆస్ట్రియా (191), డెన్మార్క్ (191) దేశాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

## గ్లోబల్ బ్యాంక్‌ల్లో లక్షలాది ఉద్యోగులకు ముప్పు

కృత్రిమ మేధా (ఏఐ) ప్రభావంతో వచ్చే ఐదేళ్లలో బ్యాంకింగ్ రంగంలో లక్షలాది ఉద్యోగాలు ఊడనున్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. ప్రస్తుతం మానవ ఉద్యోగులు నిర్వహిస్తున్న పనులను ఏఐ ఆక్రమించడంతో అంతర్జాతీయ బ్యాంకులు రాబోయే మూడు నుండి ఐదు సంవత్సరాలలో దాదాపు 2 లక్షల ఉద్యోగాలను తొలగించనున్నాయని అంచనా. ఆయా బ్యాంకుల చీఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ అధికారులను బ్లూమ్‌బర్గ్ సర్వే చేసి ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఒక్కో బ్యాంకు సగటున తమ వర్క్‌ఫోర్స్‌లో నికరంగా 3 శాతం మందిని తగ్గిస్తుందని అంచనా. ఇక కెవైసి విధులను నిర్వర్తించే పాత్రలకు




ముప్పు తప్పదని పేర్కొంది. మానవ వనరుల సంఖ్యలో 5 శాతం నుంచి 10 శాతం వరకు తగ్గొచ్చని మొత్తం 93 మంది ప్రతినిధులు పాల్గొన్న ఈ సర్వేలో దాదాపు నాలుగింట ఒక వంతు మంది అభిప్రాయపడ్డారు.

## వన్డే క్రికెట్‌లో భారత మహిళల జట్టు జోరు

### టీమిండియా 6 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌పై విజయం

### మూడు వన్డేల సిరీస్ 1-0తో ఆధిక్యం

వన్డే క్రికెట్‌లో భారత మహిళల జట్టు జోరు కొనసాగుతోంది. సొంతగడ్డపై ఐర్లాండ్‌తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో స్మృతి మంధాన సారథ్యంలోని భారత జట్టు శుభారంభం చేసింది. శుక్రవారం రాజ్‌కోట్ వేదికగా జరిగిన తొలి వన్డేలో టీమిండియా 6 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌పై విజయం సాధించింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. టీమిండియా ఓపెనర్ ప్రతీకా రావల్(96 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 83), తేజల్ హసబ్నిస్(46 బంతుల్లో 9 ఫోర్లతో 53 నాటౌట్) హాఫ్ సెంచరీలతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 238 పరుగులు చేసింది. ఆ జట్టు కెప్టెన్ గబీ



లూయిస్(129 బంతుల్లో 15 ఫోర్లతో 92) తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకుంది. లీహ్ పాల్(73 బంతుల్లో 7 ఫోర్లతో 59) హాఫ్ సెంచరీతో రాణించాడు. భారత బౌలర్లలో ప్రియా మిశ్రా(2/56) రెండు వికెట్లు తీయగా.. టిటస్ సధు, సయలి, దీప్తి శర్మ తలో వికెట్ తీసారు. అనంతరం భారత మహిళల జట్టు 34.3 ఓవర్లలోనే 4 వికెట్లకు 241 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. కెప్టెన్ స్మృతి మంధాన(29 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 41) శుభారంభం అందించింది. ఐర్లాండ్ బౌలర్లలో అర్లెనే కెల్లీ ఓ వికెట్ తీయగా.. మాగ్యూరీ మూడు వికెట్లు పడగొట్టింది. ఇరు జట్ల మధ్య రెండో వన్డే ఆదివారం జరగనుంది. టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం సొంతగడ్డపై న్యూజిలాండ్, వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లను గెలుచుకుని జోరు మీదున్న భారత మహిళల జట్టు.. హ్యాట్రిక్ సిరీస్ విజయంపై కన్నేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి భారత్‌లో జరగాల్సి ఉన్న మహిళల వన్డే వరల్డ్‌కప్ ముందు ఈ సిరీస్‌లను టీమిండియా సన్నాహకంగా వాడుకోనుంది. ఈ సిరీస్ నుంచి రెగ్యులర్ సారథి హర్మన్‌ప్రీత్ కౌర్‌కు సెలక్టర్లు విశ్రాంతినిచ్చారు. దాంతో స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన జట్టును నడిపిస్తోంది.

## ప్యాట్‌కమిన్స్ అత్యుత్తమ కెప్టెన్

### టీమిండియా మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్

ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్‌కమిన్స్‌పై టీమిండియా మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ తరం అత్యుత్తమ కెప్టెన్ అని కొనియాడాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కంటే కూడా కమిన్స్ మెరుగైన సారథని పరోక్షంగా అభిప్రాయపడ్డాడు. ఆస్ట్రేలియాతో ఇటీవల ముగిసిన ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా దారుణంగా విఫలమైన విషయం తెలిసిందే. 10 ఏళ్ల తర్వాత టీమిండియా 1-3తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఆసీస్‌కు కోల్పోయింది. అంతకుముందు సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లోనూ టీమిండియా క్లీన్ స్వీప్ అయ్యింది. ఈ పరాజయాలతో డబ్ల్యూటీసీ ఫైనల్ రేసు నుంచి తప్పుకుంది. దాంతో కెప్టెన్ రోహిత్ శర్మపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు 2021లో ఆసీస్



సారథ్య బాధ్యతలు చేపట్టిన కమిన్స్.. డబ్ల్యూటీసీ 2023, వన్డే ప్రపంచకప్ 2023, యాషెస్ సిరీస్, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ టైటిళ్లను అందించాడు. ఈ క్రమంలోనే అతని సారథ్యంపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. దినేశ్ కార్తీక్‌కు కూడా కమిన్స్ సారథ్యాన్ని కొనియాడాడు. 'నా అభిప్రాయం ప్రకారం ప్రస్తుత సమయంలో ప్యాట్ కమిన్స్ అత్యుత్తమ కెప్టెన్. మంచి దూకుడైన ఆటగాడు. అయితే తన దూకుడును మాటల్లో.. తిట్లలో కాకుండా ఆటలో చూపిస్తున్నాడు. తనదైన శైలిలో పోస్ట్ మ్యాచ్, ప్రీ మ్యాచ్ ప్రజెంటేషన్స్‌లో మీడియాను హ్యాండిల్ చేస్తున్నాడు. జట్టును అద్భుతంగా నడిపించే సత్తా అతనికి ఉంది. ప్రస్తుతం ప్రపంచంలోనే కమిన్స్ నెంబర్ వన్ కెప్టెన్.'అని దినేశ్ కార్తీక్ చెప్పుకొచ్చాడు. ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ప్యాట్ కమిన్స్ ఆల్‌రౌండ్ షో కనబర్చాడు. బౌలర్‌గా 25 వికెట్లు తీయడంతో పాటు బ్యాటింగ్‌లోనూ విలువైన పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అంతేకాకుండా డబ్ల్యూటీసీ చరిత్రలోనే 200 వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్‌గా చరిత్రకెక్కాడు. శ్రీలంకతో జరిగే ఆస్ట్రేలియా అప్‌కమింగ్ రెండు టెస్టుల సిరీస్‌కు కమిన్స్ దూరమయ్యాడు. ఇటీవలే తండ్రైన కమిన్స్ పెటర్నిటీ లీవ్ తీసుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా అతను దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. చీలమండ గాయంతో కమిన్స్ బాధపడుతున్నట్లు వార్తలు వచ్చాయి.

# స్పోర్ట్స్

## 9 ఓవర్లలో 52 పరుగులిచ్చి 5 వికెట్లు..

### రాజస్థాన్ బ్యాట్స్‌మెన్ వెన్ను విరిచిన వరుణ్ చక్రవర్తి

విజయ్ హజారే ట్రోఫీలో భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి 5 వికెట్లు తీసి సంచలనం సృష్టించాడు. వడోదరలోని కోటంబి స్టేడియంలో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తి రాజస్థాన్ బ్యాట్స్‌మెన్ వెన్ను విరిచాడు. తమిళనాడు తరపున వరుణ్ చక్రవర్తి 9 ఓవర్లలో 52 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. వరుణ్ చక్రవర్తి అద్భుత ప్రదర్శనతో తమిళనాడు జట్టు రాజస్థాన్‌ను 267 పరుగులకు ఆలౌట్




చేసింది. తమిళనాడు కెప్టెన్ ఆర్ సాయి కిషోర్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించుకోవడం సరైనదని నిరూపించాడు. అద్భుతమైన ప్రదర్శన కారణంగా, వరుణ్ చక్రవర్తి ఇంగ్లండ్‌తో జరిగే టీ20, వన్డే సిరీస్‌లకు ఎంపిక కోసం లిస్టులోకి వచ్చాడు. ఇంగ్లండ్‌కు చెందిన ప్రమాదకరమైన జట్టు భారత పర్యటనకు వస్తోంది. జనవరి 22 నుంచి భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. జనవరి 22 నుంచి ఫిబ్రవరి 2 వరకు ఇరు దేశాల మధ్య ఈ టీ20 సిరీస్ జరగనుంది. టీ20 సిరీస్ తర్వాత రెండు దేశాల మధ్య మూడు వన్డేల సిరీస్ కూడా జరగనుంది. ఇంగ్లండ్‌తో జరిగే ఈ వైట్ బాల్ సిరీస్‌లో వరుణ్ చక్రవర్తి తన మిస్టరీ స్పిన్ బౌలింగ్‌తో విధ్వంసం సృష్టించే ఛాన్స్ ఉంది. తమిళనాడుకు చెందిన స్పిన్ బౌలర్ వరుణ్ చక్రవర్తి 7 విధాలుగా బంతిని విసరగలడు. వీటిలో ఆఫ్‌బ్రేక్, లెగ్‌బ్రేక్, గూగ్లీ, క్యారమ్ బాల్, ఫ్లిప్పర్, టాప్‌స్పిన్, యార్కర్ ఆన్ టోస్ ఉన్నాయి. ఇప్పటి వరకు టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌ల్లో వరుణ్ చక్రవర్తి 13 మ్యాచ్‌ల్లో 19 వికెట్లు పడగొట్టాడు. అదే సమయంలో, అతను 70 ఐపీఎల్ మ్యాచ్‌లలో 83 వికెట్లను తన పేరిట కలిగి ఉన్నాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ కోసం లెగ్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని కూడా భారత జట్టులో చేర్చవచ్చు అని అంటున్నారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు జరుగుతుంది.



# బాలకృష్ణతో నటించడం అదృష్టం

### ప్రగ్య జైస్వాల్

'ఇందులో నా పేరు కావేరి. అభినయానికి ఆస్కారమున్న డీ గ్లామరస్ రోల్. ఇప్పటివరకూ నేను చేసిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్ర. ఛాలెంజ్‌గా తీసుకొని చేశాను. దర్శకుడు బాబీ ఈ పాత్రను అద్భుతంగా డిజైన్ చేశారు.' అని కథానాయిక ప్రగ్య జైస్వాల్ తెలిపారు. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ కొల్లి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన చిత్రం 'డాకు మహారాజ్'. ఈ సినిమాలో వన్ ఆఫ్‌ది హీరోయిన్‌గా నటించింది ప్రగ్యా జైస్వాల్. సంక్రాంతి కానుకగా ఈ నెల 12న చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ప్రగ్యా విలేకరులతో ముచ్చటించింది. 'బాలకృష్ణగారితో వరుసగా సినిమా చేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా. 'అఖండ'తో నా కెరీర్ మలుపు తిరిగింది. ఇప్పుడు 'డాకు మహారాజ్' లాంటి గొప్ప సినిమాలో మళ్లీ ఆయనతో కలిసి నటించే భాగ్యం దొరికింది' అంటూ ఆనందం వెలిబుచ్చింది ప్రగ్య జైస్వాల్. దర్శకుడు బాబీ ఈ కథ చెప్పినప్పుడే పెద్ద హిట్ అవుతుందని నమ్మానని, నిర్మాత నాగవంశీ పాషన్‌తో సినిమా నిర్మించారని ప్రగ్య పేర్కొన్నారు. జనవరి 12 తన పుట్టినరోజు అని, అదేరోజు 'డాకు మహారాజ్' విడుదల అవుతుండటం సంతోషంగా ఉందని ప్రగ్యా జైస్వాల్ పేర్కొంది.



# బీచ్‌లో ఛిల్ అయిన అలియాభట్

గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారే భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్. గతేడాది జిగ్రా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ భామ ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉంది. కాగా ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండే ఈ బ్యూటీ షూటింగ్ పనుల నుంచి బ్రేక్ తీసుకుంది. ప్రస్తుతం వెకేషన్ టూర్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఈ భామ ఇంతకీ ఎక్కడికెళ్లిందో తెలుసా..? ప్రపంచ ప్రఖ్యాత టూరిజం స్పాట్స్‌లో ఒకటైన థాయ్‌లాండ్. బికినీలో థాయ్‌లాండ్ దీవుల్లోని సముద్రంలో జలకాలాడింది. సాగరతీరంలో విహరిస్తూ ప్రకృతిని అందాలను ఆస్వాదించింది. బ్లాక్ గాగుల్స్ పెట్టుకొని స్టైలిష్‌గా బోటు రైడ్ చేసింది. ఉదయాన్నే జిమ్ సెషన్‌కు వెళ్లింది. ఆ తర్వాత తనకిష్టమైన పుస్తకం చదివింది. అలియాభట్ థాయ్‌లాండ్ వెకేషన్‌లో సూపర్ ఛిల్ అవుట్ మూడ్‌లో ఉన్న ఫొటోలు ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. అలియాభట్ ప్రస్తుతం అల్ఫా, లవ్ అండ్ వార్ సినిమాల్లో నటిస్తుండగా.. చిత్రీకరణ దశలో ఉన్నాయి.




# బాలయ్యకు తగ్గని క్రేజ్

### గంటలోనే లక్షా 56వేలకుపైగా టికెట్స్ సేల్

నందమూరి బాలకృష్ణ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం డాకు మహారాజ్. బాబీ దర్శకత్వంలో ఎన్‌బీకే 109గా తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. డాకు మహారాజ్ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. విడుదలకు ఇంకా రెండు రోజులే ఉండటంతో టికెట్ బుకింగ్ అప్‌డేట్ వచ్చేసింది. డాకు మహారాజ్ టికెట్ బుకింగ్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వ్యాప్తంగా థియేటర్లలో టికెట్ బుకింగ్స్ ఇవాళ మొదలయ్యాయి. పరిమిత షోలతో బుకింగ్స్ మొదలైన గంటలోనే లక్షా 56వేలకుపైగా టికెట్స్ సేల్ అయ్యాయి. బాలకృష్ణ సినిమాకు క్రేజ్ ఎలా ఉందో ఈ వార్త మరోసారి చెప్పేస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. రోనిత్ రాయ్, శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

# గేమ్ ఛేంజర్ బెనిఫిట్ షోలపై హైకోర్టు అసంతృప్తి




గేమ్ ఛేంజర్ టికెట్ రేట్లతో పాటు బెనిఫిట్ షోలకు సంబంధించి తెలంగాణ హైకోర్టు నేడు విచారణ జరిగింది. పుష్ప 2 ది రూల్ సినిమాకు సంబంధించి సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన మరవకముందే మరో సినిమాకు బెనిఫిట్ షోలు అనుమతినివ్వడంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. బెనిఫిట్ షోలు రద్దని చెప్పి మళ్లీ ప్రభుత్వమే అనుమతి ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించింది. ప్రేక్షకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బెనిఫిట్ షోలకు అనుమతించొద్దని తెలిపింది. అంతేగాకుండా నిర్మాతలు భారీ బడ్జెట్‌తో సినిమాలు తీసి ప్రేక్షకుల నుంచి అన్యాయంగా వసులు చేయడం సరికాదని తెలిపింది. అలాగే అర్ధరాత్రి 1 గంటల తర్వాత సినిమా షోలకి పర్మిషన్ ఇవ్వడంపై పునఃసమీక్షించాలని కోరింది. ఈ మేరకు హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తను ఆదేశించింది. ఈ కేసుపై తదుపరి విచారణను జనవరి 24కి వాయిదా వేసింది.

# అమ్మో ఇమాన్వి..

### ప్రభాస్ హీరోయిన్ జోరు మామూలుగా లేదుగా..!



ఇమాన్వి.. ఇమాన్వి ఇస్మాయిల్.. ఈ పేరు గుర్తు పెట్టుకోండి.. రాబోయే రోజుల్లో ఎక్కువగా మాట్లాడుకోవాల్సి ఉంటుంది. ఎప్పుడొచ్చాం అన్నది కాదన్నయ్యా.. ఎంత స్పీడ్‌గా దూసుకుపోతున్నాం అనేది ఇంపార్టెంట్ అంటున్నారు ఈ జనరేషన్ హీరోయిన్లు. అందుకే ఒక్క సినిమా కూడా రిలీజ్ కాకుండానే అన్ని ఇండస్ట్రీల్లో రచ్చ చేయడానికి రెడీ అవుతున్నారు. మొన్నటికి మొన్న భాగ్యశ్రీ బోర్సే ఇదే చేసింది. మిస్టర్ బచ్చన్ డిజాస్టర్ అయినా కూడా ఈమెకు చేతినిండా ఆఫర్స్ ఉన్నాయి. దుల్కర్ సల్మాన్, విజయ్ దేవరకొండ లాంటి క్రేజీ హీరోలతో నటిస్తుంది ఈ బ్యూటీ. తాజాగా మరో హీరోయిన్ కూడా ఇలాగే మాయ చేస్తుంది. ఆమెవరో కాదు.. ఇమాన్వి ఇస్మాయిల్.ఎవరీ అమ్మాయి ఎక్కడా పేరు కూడా విన్నట్లు లేదే అనుకుంటున్నారేమో..? అందుకే చెప్తున్నాం పేరు గుర్తు పెట్టుకోండి తర్వాత మాట్లాడుకునే పేరు అవుతుందని..! ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న సినిమాలో ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తుంది. ఎక్కడో ఫారెన్‌లో రీల్స్ చేసుకునే ఈ అమ్మాయి అనుకోకుండా తన డ్యాన్స్ ట్యాలెంట్‌తో హను రాఘవపూడి కంట పడింది.. దాంతో దెబ్బకు జాతకం మారిపోయింది. ప్రస్తుతం ఫౌజీలో నటిస్తున్న ఈ బ్యూటీకి.. ఇది సెట్స్‌పై ఉండగానే మరిన్ని ఆఫర్స్ వస్తున్నాయి

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**